# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com September - October 2013




# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)

54 Erie Ave, Rockaway, NJ 07866

# తెలుగు జ్యోతి

సంపుటి: 30 సంచిక: 5

సెప్టెంబర్ – అక్టోబర్ 2013



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com

**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.

**Kanaka Tatikola** and **Vasant Naidu Tanna** representing TFAS Board of Trustees.



**Board of Trustees**
**April 2012 – March 2014**

**President**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
president@tfas.net

**Vice-President**
***Vasant Naidu Tanna***
287 Pinelli Drive
Piscataway, NJ 08854
(732) 319-8155
vicepresident@tfas.net

**Secretary**
***Srinivasarao Gandi***
208 Margaret Ct.
South Plainfield, NJ 07080
(732) 221-8017
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Bindu Madiraju***
(732) 609-1836
events@tfas.net

**Youth Services**
***Kanaka Tatikola***
(908) 720-5050
youth@tfas.net

**Membership Services**
***Ananta Sudhaker Uppala***
(908) 251-5330
membership@tfas.net

**IT Services**
***Satya Nemana***
(732) 762-7104
info@tfas.net

**Community Affairs**
***Ramesh Chandra***
(732) 900-2109
community@tfas.net

**Advisors**
***Mr. Damodar Gedala***
***Dr. Suneetha Kanumuri***
**Mr. Rohinikumar Vemula**

**Founder Editor:**
**Late Kidambi Raghunath**


## మా మాట

ఒక అర్ధ శతాబ్దం పైగా తెలుగు వారిని అలరించిన "ప్రమదా వనం" వాడి పోయింది. "పాత కెరటాలు" విరిగి పడ్డాయి. "నన్ను అడగండి" అన్న గళం మూగపోయింది. తెలుగు సాహితీ లోకాన్ని సుసంపన్నం చేసిన ప్రముఖ రచయిత్రి శ్రీమతి మాలతీ చందూర్ సుదూర తీరాలకి తరలిపోయారు. స్త్రీ సమస్యల పరిష్కారానికి శ్రమించినా ఆమె స్త్రీ వాదానికి పరిమితం కాలేదు. ఆమె శీర్షికల పాఠకుల్లో స్త్రీలతో పాటు పురుషులు కూడా ఎక్కువ సంఖ్యలో వుండేవారు. అరవయ్, తొంభై దశకాల మధ్య ఇంగ్లీషు చదువుల అవకాశం లేని పల్లె స్త్రీలకి కూడా "మేడం బోవరీ", "గాన్ విత్ ద విండ్ "లాంటి నవలల్ని పరిచయం చేసిన మేధావి. ఆమె ప్రశ్నలు సమాధానాలు చదివిన ఉత్తేజం పొందిన ఎందఱో యువతీ యువకులు ఐ.ఏ.ఎస్,ఐ.పీ.యస్- వుద్యోగాలు సంపాదించుకున్నారు. సాహిత్యం ఒక వృత్తి గా మారిపోయిన కాలంలో కూడా ఆమె నమ్మిన ఆదర్శాలకి కట్టుబడి తన సాహితీ వ్యవసాయాన్ని సాగించారు. తెలుగు సాహిత్యాకాశంలో శ్రీమతి మాలతీ చందూర్ ఒక ధ్రువ తార. ఆమెకు తెలుగు జ్యోతి అక్షరాంజలి ఘటిస్తోంది. ఆమె జీవిత, సాహిత్య విశేషాల గురించి డా. కళ్యాణ్ కుమార్ గారి వ్యాసంలో చదవండి. మహా భారతంలో కురు వృద్ధుడు గాంగేయుడు. ఇచ్చిన మాట కోసం తన జీవితాన్ని త్యాగం చేసి, పైగా అధర్మపరుల కొమ్ముకాశాడన్న అపప్రధని మూటగట్టుకున్నాడు. ఆ మహావీరుని గొప్పతనాన్ని నిరూపించే ప్రయత్నమే శ్రీ కాశీనాధుని సాంబశివరావుగారి రచన "మహాభారత వీరుడు". జ్ఞానమంటే మన అజ్ఞానాన్ని మనకి ఎరుకపరచేది. ఈ రోజుల్లో చదువుల ధ్యేయం అర్ధాపేక్షేగాని కాని జ్ఞానాపేక్ష కాదని కాదన్నది ఎల్లరకూ విదితమే. దీనికి కార్పోరేట్ పాఠశాలలు ఇతోధికంగా ప్రోత్సహిస్తున్నాయి. భారతదేశంలో ప్రస్తుతం వున్న విద్యావిధానం జ్ఞాన సముపార్జన కి ఎలా సహకరించేలా చేయాలో అన్న అంశం పై డా. గవరసాన వారి పరిశోధక వ్యాసం, ఇంకా అనేక కథలు, కవితలు , ముళ్ళపూడి రమణని గుర్తు చేసే హాస్యస్ఫోరకమయిన స్కెచ్ ఈ నెల ప్రత్యేకతలు. మీరు చదివి, మీ అభి ప్రాయాల్ని మాకు తెలియజేయండి. తెలుగు జ్యోతి లో పేజీలు పెద్దల రచనలకే కాదు మన పిల్లల రచనలకి, బొమ్మలకి ముఖ్యంగా యువతరానికి. వారు తెలుగు లోనే రచనలు చేయనక్కరలేదు. ఇంగ్లీష్ లో కూడా వుండచ్చు. వారిని ప్రో త్సహించండి.

ఈ తెలుగు జ్యోతి రేపటి రోజున వారిదేనని, వారే నడపాలని మనం మర్చిపోకూడదు. ... భవదీయుడు దివాకర్ పేరి


విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| TFAS President's Message | 5 |
| చలి కాలపు ఉదయం తమ్మినేని యదుకుల భూషణ్ | 5 |
| మనుచరిత్రలో లోకోక్తులు వేమూరి వేంకట రామనాధం | 7 |
| యప్పి పప్పి రాధిక నోరి | 11 |
| జ్ఞానమే లక్ష్యముగా... గవరసాన సత్యనారాయణ | 17 |
| ఆడపిల్ల తండ్రి కొమరవోలు సరోజ | 24 |
| విదుషి మణి 'మాలతీ చందూర్' డా. కళ్యాణ్ కుమార్ | 27 |
| మహాభారత వీరుడు కాశీనాధుని సాంబశివరావు, | 29 |
| అందిన ద్రాక్షపళ్ళు పుల్లన! జొన్నలగడ్డ శ్యామల | 33 |
| ఎవరి మనసు ఎవరికి మనోహర బోగా | 34 |
| పూయని పూదోట డా ఉమ ఇయ్యుణ్ణి | 34 |
| న్యూ గిరీశం లెక్చర్ డా. చింతపల్లి గిరిజా శంకర్ | 35 |

కవర్ పేజీ: **ఎదురు చూపు ...**( ఆర్టిస్ట్ : శ్రీ తురగా చలం)



The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

**www.gastromedhealthcare.com**

**Gastromed@aol.com**

286 East Main Street, Somerville, NJ
**(908) 231-1999**

515 Church Street, Bound Brook, NJ
**(732) 356-0420**

203 Towne Center Dr., Hillsborough, NJ
**(908) 359-1639**

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
**(732) 339-8810**



Dear Friends and TFAS Members, మీ అందరికి దసరా మరియు దీపావళి శుభాకాంక్షలు. We are gearing up for the Annual TFAS cultural competitions and Deepavali Samabaralu. The competitions will encourage close to 300 youth/adults from Tri-State, to participate in dance and music competitions. We express our sincere gratitude to parents and teachers for their tremendous hard work. Selected prize winners for these competitions will be performing at our Grand Deepavali celebrations on November 16, 2013. The Executive Committee is working very hard to put together a GALA show by our children, along with celebrities and musicians from Tollywood. The details about exact venue and program will be posted on our website. On a separate note, we have started election process to select the board of trustees for term April 2014 - March 2016. TFAS board of Trustees is proud to have approved a three member Election Committee consisting of the following TFAS well wishers and experienced individuals.

**Sankara Rao Polepalle**: Sankara Rao Garu is an active member in the Telugu community of New Jersey from early 80s.One of the founding members of the TFAS and served as a trustee in the first TFAS committee and has served in the TFAS election committee for 4 years in the past.

**Satyaveni Rao**: Satyaveni Garu is a TFAS veteran and a well-wisher and great supporter. She was a TFAS cultural chair and instrumental in starting the Sankranthi Children's program, she also served as TFAS president from 2002-2004 and as TFAS advisor for 4 years after her term

**Radha Kasinadhuni:** Mrs. Radha Kasinadhuni is a well-known community leader and TFAS well-wisher. She currently is part of the Editorial staff of TJ magazine. She served as TFAS youth chair and treasurer in the years 2000 to 2004

I am sure this committee based on their experience and dedication will follow the due process. I along with the rest of the trustees thank you your support and request you to attend Deepavali Program and make it a Grand success.

Sincerely,
Manju Bhargava, TFAS President

---

## చలి కాలపు ఉదయం

తమ్మినేని యదుకుల భూషణ్

ఏడుపునాపని
గడుగ్గాయికి
ఏ అర్ధరాత్రో
స్తన్యమిచ్చి
అలసి మహానదిలా

నిదురిస్తున్న భార్య
తల్లి పక్కన
పిల్లకాలువలా
వెల్లకిలా పడుకుని
తెల్లవారు ఝామున

కలలో నవ్వే పసికూన
చలి కాలపు ఉదయం
చప్పుడు కాని రీతిలో
నిద్ర పరదాలు తెరచి
పలుచని ఎండలో


చప్పున వెలిగిపోయే
లేత వదనాలను
వదిలి నెమ్మదిగా
లేచిపోతాను

---

## తెలుగు జ్యోతి సంపాదక వర్గంలో మార్పు

పదేళ్ళ తరువాత నేను తెలుగు జ్యోతి సంపాదకుడు పదవి నుంచి విరమిస్తున్నాను. తెలుగు కళా సమితి కార్యవర్గం పేరి దివాకర్ ని తెలుగు జ్యోతి కొత్త సంపాదకుడు గా నియమించారు. ఈ బాధ్యత స్వీకరించిన పేరి దివాకర్ కి నా కృతజ్ఞతలు, మనః పూర్వక అభినందనలు. పదేళ్ళక్రితం, అక్టోబర్ 2003 లో తెలుగు జ్యోతి సంపాదకుడు శ్రీ కిడాంబి రఘునాథ్ అకాల అస్తమయ వార్త తెలియగానే డా. సత్యవేణి, తెలుగు కళా సమితి అద్యక్షులు, నన్ను తెలుగు జ్యోతి సంపాదకుడుగా నియమించారు. 1984 నుంచి అవసరమైనప్పుడు రఘునాథ్ కి తెలుగు జ్యోతి ప్రచురణకి చేయూత నివ్వడమే సంపాదకుడు అవడానికి నా అనుభవం.

జనవరి 2011 లో పేరి దివాకర్ మా సంపాదక వర్గంలో చేరడం జరిగింది. అంతకు ముందుకూడా నేను, అనంత సుధాకర్ లాగానే, దివాకర్ కూడా తెలుగు జ్యోతి ప్రచురణకు రఘునాథ్ కి సహాయ పడడం జరిగింది. దివాకర్ సంపాదక వర్గంలో చేరడానికి మరొక కారణం తెలుగు జ్యోతిని 'soft copy'గా తయారు చేయడం. ఈ మార్పు వలన తెలుగు జ్యోతి ని ఇంటర్నెట్ లో పెట్టడం, సభ్యులకి email ద్వారా పంపడం సులభమయింది. ఈ పదేళ్ళలోనూ కాశీనాధుని రాధ, దశిక శ్యామలాదేవి, వైదేహి శశిధర్, ఉప్పల అనంత సుధాకర్ సహాయంతో తెలుగు జ్యోతి విజయ వంతంగా నడిచిందని నా నమ్మకం. ఈ ఉప సంపాదక వర్గం దివాకర్ కి సహాయం చేస్తూ తెలుగు జ్యోతి ని మరింత ఘనమైన పత్రిక గా చేస్తారని ఆశిస్తూ... శుభాకాంక్షల తో **భావరాజు మూర్తి**


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

# మనుచరిత్రలో లోకోక్తులు

వేమూరి వేంకట రామనాథం

అల్లసాని పెద్దన వ్రాసిన మనుచరిత్ర లోని కవితాసారస్యం గుఱించి కొన్ని వ్యాసాలు వ్రాశాను.అందులో ఒకటి సుమారు ఏడాది క్రిందట, శ్రీమతి శారదా పూర్ణ ఏర్పరచిన సభలలో, చికాగోలో, నా ఉపన్యాసంగా వెలిబుఱచాను. ఈ వ్యాసం ఆ గొలుసులోనిది. మఱొకటి. ఇందులో ఆ కావ్యం లో గల లోకోక్తులను పుష్కలంగా చర్చించటమే కాక, వాటి ఉపయోగ నైపుణ్యం బట్టి కథా సందర్భానికి ఎంత ఔచిత్యం చేకూర్చే ప్రతిభ వాటిలో ఉన్నదో బయలు పఱచే ప్రయత్నం ఉంది.

లోకోక్తులను ప్రవేశపెట్టటంలో కవికి రెండు విధాలయిన ప్రయోజనం కలుగుతుంది. ఒకటి, చెప్పబడే విషయం అతి సూక్ష్మంగా, సూటిగా పాఠకుని మనసుకు స్ఫురిస్తుంది. రెండు సంస్కృత శబ్దాలు ఎక్కువగా పడుతున్న పద్యాలలో మధ్య మధ్య చక్కని తెలుగు సామెతలు, నుడికారాలు, వాటికి సూటి అయిన యితర పద ప్రయోగాలు ప్రత్యక్షమయితే, రచన యొక్క ఆకర్షక శక్తి ఇనుమడిస్తుంది. అవి వర్ణింపబడిన సన్నివేశాన్ని మఱింత ఆకర్షణవంతంగా మనసుకు అందజేస్తాయి. అయితే ఇలాంటి మాటల గొలుసులను పద్యాలలో ఇఱికించటం అంత సులభం కాదు, ప్రజ్ఞావంతుడైన కవికి తప్ప.

**ఒక షరా. పద్యంలో ఇమిడ్చిన లోకోక్తులు దాని ప్రౌఢ శైలిని భ్రష్టం చేసేట్లు ఉండరాదు.** అందులోని పదాల కూర్పుతో సరిసమానంగా తూగగల తాహతు వాటికి ఉండాలి. లేదా, అవి కృత్రిమంగా ఉన్నట్లు అనిపిస్తుంది. వాటి అర్థసూచనల పైన వాటి సార్థక్యం ఆధారపడి ఉండటమే కాక, వాటిలోని పదసంచయం మీద కూడ వాటి సౌందర్యం నిల్చియుంటుంది. పద్యంలో లోకోక్తి నొకటి యిమడ్చటంలో ముఖ్యఉద్దేశ్యం వర్ణింపబడిన విషయం. మనసుకు "ఠపీ" మని తట్టేట్లు చేయడం. లోకవ్యవహారంలో స్ఫుటంగా పాఠకులకు తెలిసిన విషయాల "వెనుక తెరలో" ఈ సూక్తుల అంతరార్థం మెఱుస్తూ ఉంటుంది.

**సార్థక్యం క్లుప్తంగా విశదీకరించటం**; సాధ్యమయినంత వఱకు కథను చెప్పటం తొలగించి, సందర్భగ్రాహ్యమునకై వలసినంత మాత్రమే వివరణనందించటం. ఈ కట్టుబాట్లతో వ్రాసిన యీ వ్యాసంలో ఎత్తి చూపిన అన్ని లోకోక్తులు సమానదీర్ఘంగా చర్చించటం తటస్థపడదని మనవి చేస్తున్నాను. మఱొక ఉపోద్ఘాతప్రాయమైన వాక్యం: ఈ వ్యాసశీర్షిక "లోకోక్తుల"న్నా, ఆ పదం కొంత విశాల సూచనగా పరిగణించాలి. కొన్ని **అర్థాంతరన్యాసాల** వంటివి కూడా ఈ సంకలనం లో ఉన్నాయి. ప్రభావంలో లోకోక్తుల వంటివే యవి.

1. "**అచటఁ బుట్టిన చిగురుఁ గొమ్మైన జేవ**" (ఆశ్వాసం 1-పద్యం 50) ఇది ప్రథమాశ్వాసములో అరుణాస్పదపురం వర్ణించటంలో – నాలుగు వర్ణాల వారిని ఘనంగా సూచించే సీసపద్యం చివర తేటగీతిలోని తుదిపంక్తి. "ఇది యది యని యేమి చెప్పా లి," "అచట ..." అన్న సమాపన వాక్యంతో ఈ పద్యం అంతమవుతుంది. అచ్చటి ప్రతిది సారం కలది అని ఆ పురం ప్రశంసిపబడింది.

1. "**పండిన పెరటి కల్పకము వాస్తవ్యుండు**" (1-66): గార్హస్థ్యమును వర్ణించే సీసంలో ఇదొక ప్రశంసావాక్యం. గృహస్థు ఎంత ప్రశస్తి యోగ్యుడో తెలిపే పంక్తులలోనిది. ఇంటి వెనుక దొడ్డిలో సులభంగా లభ్యమయ్యే కల్పవృక్షం లాంటి వాడు గృహస్థు, అని వర్ణించాడు.

2. "**దొడ్డిఁ బెట్టిన వేల్పు గిడ్డికాపు**" (1-66): అదే పద్యంలో గృహస్థు నకు మఱొక పొగడ్త. పెరడులో నిల్చినట్లుగా లభ్యమయ్యే కామధేనువు యొక్క రక్షణము, అన్నాడు.

ఈ రెండు అలంకారోక్తులు గృహస్థునకు సంఘములో గల స్థానం నిరూపించే పల్కులు.

3. "**ఏండ్లును బూండ్లును బట్టు**" (1-73): సిద్ధుడు చూచిన వివిధ ప్రదేశములను గూర్చి ప్రవరుడు విని, యిన్ని స్థలాలకు ఎవరైనా వెళ్ళవలెనంటే యెంతో కాలం పడుతుంది. మీరేమో, "ప్రాయపుం జిఱుతతనంబు"న ఉన్నారు. మీ మహిమలు మీకే తెలియాలి" అంటాడు.

4. "**ఠవ ఠవ లేకరుగుదుము హుటా హుటి సడలన్**" (1-76). అంత చిన్నవయసులోనే ఎంతెంతో దూరములలో ఉన్న ఎన్నో స్థలాలను తాము శ్రమ గాని అడ్డంకి గాని లేకుండానే గమన వేగము జారక ప్రయాణం చేయగలమని, ఆ సిద్ధుడు చెబుతాడు. ఈ మాటలపొందులో అలాంటి అతి దూరప్ర యాణాలు తనకు ఎంత చులకనో ధ్వనింప జేశాడు – చక్కని తెలుగు వాడుక




# LAW OFFICES OF JANETHA R. KANCHARLA

## SERVICES AVAILABLE

- Business Immigration
- Family Based Immigration
- Consular Processing
- Immigrant Visas
- Non-Immigrant Visas
- Naturalization

## IMMIGRATION SOLUTIONS THAT WORK FOR YOU.

The Law Offices of Janetha R. Kancharla is located in Herndon Virginia / Washington DC. Firm handles a variety of immigration matters, including employment and family based cases, as well as the areas of adjustment of status and naturalization.

AILA

The mission of the Law Offices of Janetha R. Kancharla is to continue to provide our clients with the highest level of personal and professional service for their Immigration needs. Please contact us to discuss any specific situation to see how we may be able to assist in reaching a resolution.



13800 COPPERMINE RD, SUITE # 177, HERNDON, VA 20171
PHONE: (703) 880-6409

EMAIL: JANETHA@JANETHALAW.COM

WWW.JANETHALAW.COM

ప్రయోగాలలో ప్రవరునికి - కథాక్రమ విశేషంగా – ఆతురత హెచ్చింది. తాను కూడ అలాంటి తీర్థయాత్రల వలన "ధన్యాత్ముడు" కావలెనని.

5. "**దైవ కృతమున కిల నసాధ్యంబు కలదే**" (2-13) . ప్రవరుడు హిమాలయ ప్రాంతములో తిరుగుతూ ఉండగా తన పాదాలకు గల పూత కరగిపోయింది. తానలాంటి దుస్స్థితి కోరుకొనక పోయినా, అది తటస్థించకూడదని మనసులో ఉన్నా, దేవుడు తలుస్తే యేది జరుగదు? అని పెద్దన చిన్న ప్రశ్న విసిరాడు. – అర్థాంతరన్యాస యోగ్యంగా.

6. "**దైవంబ, కినుకనిట్లు పాఱపైచితె మిన్నులు పడ్డచోట**" (2-17 ) అని విచారిస్తాడు ప్రవరుడు. ఎచ్చట, ఆకాశం పడ్డ చోట! నిజానికి ప్రకృతి శాస్త్ర రీత్యా ఆకాశం అన్ని చోటులను ఉంది. కాని అంత ఎత్తయిన హిమవత్పర్వతాల అంచుల మీద అది పడ్డట్లు తోచింది ప్రవరునికి. ఆ మాటల పొందులో ఒక అంతస్స్ఫురణ ఉంది. ఇక్కడ మఱేమీ లేదు, మఱెవ్వరు లేరు, కేవలం ఆకసం ఊడి పడిన చోటు ఇదియని. ఇందున్నది మాటల సొగసు, సందర్భక్రమంలో మరింత రాణించింది.

7. "**బుద్ధి జాడ్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్** "(2-16). ప్రవరుడు విలపిస్తాడు, ఆ మందు మహిమను ఎన్నో పుణ్య స్థలాలున్నాయి దర్శించటానికి , అవి కాక "యీ మంచు కొండకు రాఁజెల్లునె?" అని ప్రశ్నించుకుని, తనను తానే సముదాయించుకొన్నట్లుగా, ఈ వాక్యం ఉచ్చరిస్తాడు, శ్రోత్రియులు అనగా, తన వంటివారు – బుద్ధి కలిగిన జడత,జడ్డు వలన పిచ్చివారు గదా, అని సాధారణీకరిస్తాడు.

8. "**మగువ పొలుపుఁ దెలుపు నొక్క మారుత మొలసెన్**" (2-24) . "మృగమద సౌరభ ... పరిమళమై " యున్న మూడు పంక్తుల సమాసం పైన చిఱుతలు మ్రోగించినట్లు ఈ మాటలతో కందపద్యం నాల్గవ పంక్తి పూర్తిఅయింది. ఒక గాలి విసరిందట, అది ఒక స్త్రీ యొక్క "విధము" తెల్పునట్లుగా ఉన్నదట. ఈ చరణమే వరూధిని రంగప్రవేశానికి నాందీ తుల్యమైన కవి వాక్యం. కొంచెం తఱచి చూస్తే, కేవలం ఎవరో స్త్రీ ప్రక్క ఉన్నదన్న భావం కన్న ఆమె "పొలువు" ముందు వ్యక్తమయ్యే తీరు – ఆ గాలి యూపులోనే వ్యక్తమయిందట! వరూధినిని ప్రవేశపెట్టటంలో ప్రప్రథమంగా ఆమె "పరిమళము" ప్రవరునికి అనుభవమైనది సూచించాడు పెద్దన; రాబోయే దృశ్యానికి ఈ ఉక్తి నాందీ తుల్యంగా ప్రయోగించాడు.

9. "**భ్రమర కీట న్యాయము**" (2-33): తుమ్మెద సామాన్యమైన పురుగు అయినట్లు, అని యీ ప్రయోగం యొక్క భావం. ఈ మార్పు ఆమెలో ఎలా కలిగింది అంటే "మనుష్యుని భావించుట" వలన. ప్రవరుని తాను చూచే చిత్తరువు చూపులో తన దేవతాలక్షణమైన అనిమేషత్వము మానింది; అలాగే దేవతలకు లేని చెమటలు తన మేన క్రమ్మినాయి, మోహవిభ్రాంతిలో ఆమెకు గల గీర్వాణ సహజమైన బోధకళ తఱిగింది. ఇలా మనుష్యుని భావించుట వలన మానుషత్వము క్రమ్మిందామెలో!

10."**పద్మ సంభవ వైకుంఠ భర్గసభలు సాము గరిడీలు మాకు గోత్రామరేంద్ర**" (2-43). "**ననవిల్తు శాస్త్రంపు మినుకు లావర్తించు పని వెన్న తోడఁ బెట్టినది మాకు**" (2-43) ప్రవరునకు వరూధిని తనను గుఱించి – తన యునికి, తన కార్య కలాపము గుఱించి – చెప్పే సీసములో కొన్ని పంక్తులివి. మన్మథుని చదువులను వల్లించటం తమకు వస్తుతః అబ్బిన అబ్బిన విద్య అని, బ్రహ్మ విష్ణు మహేశ్వరుల ఆస్థానాలు తమకు వ్యాయామ ప్రదేశాలు అని గర్వంతో పల్కుతుంది. అంటే తన – బోటి వారి – కార్యకలాపం స్వర్గలోకంలోనే అతి ప్రసిద్ధమైనదని , అప్రతివంతమైనదని హెచ్చులు చెప్పుకుంటుంది. "ఇక నీవు లెక్కా" అన్న ధ్వని వెల్లడి చేస్తుంది.

12. "**కాల్నిలువ కింటికి పోయెదనంచుఁ బల్కెదు**" (2-50). ఇంటికి పోవలెనని తహతహ పడే ప్రవరుని "ఎందుకయ్యా " అని అధిక్షేపిస్తుంది. ఇక్కడ కొంత తడవు నిల్వలేవా, అంటుంది. తిరుగుడులో ఉత్సుకత గల వానిని "కాలు నిలువని వా"డవని మనం సాధారణ సంభాషణలో వింటూ ఉంటాము గదా.

13."**అంధునకుఁ గొఱయె వెన్నెల**" (2-56). గంధర్వాంగనల పొందు వంటి వెన్నెలకు నోచుకొననివాడవని ప్రవరుని దెప్పుతూ వరూధిని అంటుంది, వెన్నెల గ్రుడ్డివానికి ప్రయోజనకరమా అని ఎత్తిపొడుస్తుంది. తన తోడి పొందు, సుఖము, వెన్నెల యని, అది గ్రుడ్డివానికి ప్రయోజనమా అని ప్రశ్నిస్తుంది.

14. "**చెప్పకు మిట్టి తుచ్ఛ సుఖముల్ మీసాల పైఁ దేనియల్**" (2-65). ఎంతకు తగ్గక తన్నొడబఱుచ నెంచే వరూధినితో ప్రవరుడంటాడు, "**నీవు వర్ణించేవన్ని తుచ్ఛమైన సుఖాలు**," అని.

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**<u>Office Hours:</u>**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

వాటిని మీసాలపై తేనియలుగా నిరసిస్తాడు. మీసాలకు ఏదో కొంత అందం కొల్పినా తేనెల రుచి తెలియవలసింది, తెలిసి కొనగలిగినది నాలుక గదా. దానికి కాక మీసాల మీద ఘనంగా తేనెలు పూసుకుంటే, ఫలితం ఏముంటుంది? అవి క్రమంగా నేల రాలుతాయి, వాటి ఫలం నాల్కకు కలుగకుండానే.

15. “**వనిత తనంతఁ దా వలచి వచ్చినఁ జుల్కన కాదె యేరికిన్**“(2-66). ఎంతకు తనకు సుముఖుడు కాని ప్రవరునితో వరూధిని అంటుంది; “నేనింత బ్రతిమాలుతున్నా నీకు నావైపు బుద్ధి తిరగలేదు. అవునులే, స్త్రీ తనకు తానే వలచి వస్తే ఎవరికైనా చులకన కాదా” అంటుంది. స్త్రీ యొక్క సాహచర్యం, ప్రణయఫలం ఆతురతతో కోరుకొనవ వలసింది గాని, స్త్రీయే తన్ను తాను అర్పించుకుంటే, పురుషుని కోసం ఆర్తి నందితే, పురుషునికి ఆమె లోకువ అవుతుంది గదా. అనగా కోరబడిన స్త్రీతో పోల్చితే , తానే వెంటబడే స్త్రీ తేలిక అయిపోతుంది, అని ఆమె ప్రవరుని గూటిస్తుంది.

16. “**కలంచునే సతుల మాయల్ ధీరచిత్తమ్ములన్** “(2-68). ఇది “ప్రాంచదద్భూషణ ...” యన్న ప్రఖ్యాత శార్దూలం లోని తుది వాక్యం. వరూధిని ప్రవరుని కౌగిలించినప్పుడు అతడు “ఓర మోమిడి” “పోమ్మంచు ద్రోచి” నప్పటి అర్థాంతరన్యాసం. “ధీరు”డనగా “విద్వాంసుడు”, “ధైర్యము గలవాడు” అని నిఘంటువులో ఉన్నది. ప్రవరుడీ రెండు విశేష్యములకు తగిన వాడు. ఇది కవి తెల్పదలిచిన సూక్తి. సన్నివేశము సముచితముగా ఉన్న సంధర్భంలో ఆ నీతిని ప్రపంచించాడు పెద్దన. (ఇంకా వుంది)

## యప్పి పప్పి

రాధిక నోరి


సీతామహాలక్ష్మి పుట్టిన వెంటనే వీరవెంకట సూర్యనారాయణవరప్రసాదుకి పెళ్ళాం పుట్టింది అన్నారు అందరూ. తన సంపదంతటికీ వారసుడు పుట్టకుండా కట్నకానుకల ఖర్చుని వెంట పెట్టుకుని కూతురు పుట్టిందని వాళ్ళ నాన్న నిరుత్సాహపడినా, కూతురిని బావమరిది కొడుక్కే ఇస్తే తన ఆస్తి బయటకు పోదని, పైగా బావమరిది ఆస్తి కూడా తన పెత్తనం కిందికే వస్తుందని వూహించి కాస్త వూపిరి తెచ్చుకున్నాడు. వందల ఎకరాల మాగాణి పొలాలు, కొబ్బరి తోటలు,అరటి తోటలు, మామిడి తోటలతో తమింటికి సాక్షాత్తూ ఆ శ్రీమహాలక్ష్మే రాబోతోందని మేనత్త మొగుడు చాలా ఆశపడ్డాడు. ఆడపిల్ల సాక్షాత్తూ లక్ష్మి అని అమ్మ, కోడలైనా కూతురైనా ఈ సీతే అని మేనత్త మాత్రం తెగ మురిసిపోయారు. ఇంతమంది లాలనలో ముద్దుముచ్చట్లకి ఏ మాత్రం లోపం లేకుండా అల్లారుముద్దుగా పెరిగింది సీతామహాలక్ష్మి. తోడుగా సూర్యనారాయణ గారానికి కూడా ఏమి లోపం లేదు. అందరూ రాజకుమారుడిలాగా చూసేవారు. కాకపోతే ఆడపిల్ల అని సీత అంటే మాత్రం అందరికీ కొంత పక్షపాతం వుండేది. అంతే! ఆటల్లో కొట్టుకున్నా, అలిగి ఆగడం చేసినా అందరూ సీతనే వెనకేసుకొచ్చేవారు. ఆడపిల్లతో నీకు వంతులా, ప్రతిదానికీ ఇంత పంతం ఏమిటీ, అల్లరి ఆపి చదువు సంధ్యల మీద ధ్యాస పెట్టడం ఏమన్నా వుందా లేదా అని అందరూ సూర్యనారాయణవరప్రసాదు మీద విరుచుకు పడిపోయేవారు. ఈ అకారణ పక్షపాతం ఏమిటో, కేవలం ఆడపిల్ల అయినంత మాత్రాన సీతకు అంత ప్రత్యేకత ఎందుకు ఇవ్వాలో, పాపం, సూర్యనారాయణ వరప్రసాదుకి ఎంత ఆలోచించినా అస్స లు అర్థం అయ్యేది కాదు.

అయినా సీతామహాలక్ష్మి అంటే మనసులో ప్రేమ మాత్రం



Edison/Plainsboro, NJ

**Learn car Driving**
**By Certified & Professional Instructor**
☎ CALL (732) 429-2323 teachmedriving@gmail.com
**Free Pickup and Drop off**



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a ***FREE*** Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21 Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life... TO LAST A LIFETIME***

బోలెడంత. చిన్నప్పుడు సీతని తన వీపు మీద ఎక్కించుకుని గుర్రం ఆట ఆడించేవాడు. కుక్క పిల్ల లాగా భౌ భౌ మని అరుస్తూ ఆమెని నవ్వించాలని తెగ తాపత్రయపడేవాడు. కానీ, సీతామహా లక్ష్మి, పాపం, జడుసుకుని ఏడుపు మొదలిడితే ఆ ఏడుపు మాన్పించటానికి వీపు మీద ఉప్పు మూట లాగా ఎత్తుకుని, ఇల్లంతా తిప్పి, తినటానికి మిఠాయిలు ఇచ్చి, పాపం తెగ తిప్పలు పడేవాడు. చూసేవాళ్ళందరు కాబోయే పెళ్ళాం అంటే ఇప్ప టినుండే ఎంత ప్రేమో, సీత ఏడిస్తే ఒక్క క్షణం కూడా చూడలేడు అని సూర్యనారాయణ వరప్రసాదు ప్రేమ గురించి పొగిడేవారు. అతను మాత్రం ఎవ్వరి మాటలూ పట్టించుకునేవాడు కాదు. అలా చిన్నప్పటినుండి సీతామహాలక్ష్మి , సూర్యనారాయణ వరప్రసాదు కలిసిమెలిసి జంటగా ఒకరంటే ఒకరు ప్రాణంగా పెరిగారు. చిన్నప్ప టినుండీ కలిసి ఆడేవారు, పాడేవారు, కలిసి తినేవారు. స్కూలులో సీతామహాలక్ష్మి కంటే సూర్యనారాయణ వరప్రసాదు ఒక నాలుగు క్లాసులు ఎక్కువ వుండేవాడు. కానీ చదువులో మాత్రం సీతామహా లక్ష్మి అతని కంటే ముందు వుండేది. ఎక్కువ మార్కులు తెచ్చుకుని క్లాసులో ఎప్పుడూ ఫస్టున వచ్చేది. సూర్యనారాయణ వరప్రసాదు తెలివితేటలకేమి తక్కువ కాకపోయినా చదువులో మాత్రం అంతంతమాత్రంగానే వుండేవాడు. నువ్వు బాగా చదవక పోతే మీ మామయ్యా సీతను నీకు ఇవ్వకుండా బాగా చదువుకున్న ఏ అయ్యకో ఇచ్చేస్తాడు అని ఎవరైనా నవ్వుతూ ఏడిపిస్తే మాత్రం వూరుకునేవాడు కాదు. “ఎందుకు ఇవ్వడు? ఇవ్వకపోతే వూరుకుంటానా?” అంటూ రోషంగా దబాయించే వాడు. “బాగా చదువుకో నాన్నా! నువ్విలా చదువుమీద ధ్యాస పెట్టకుండా అల్లరిచిల్లరిగా తిరిగితే సీతకు నీమీద ప్రేమ ఎలా వుం టుంది? మామయ్యకి మాత్రం నువ్వంటే ఇష్టం ఎందుకు వుంటుందీ? చూసేవాళ్ళు మాత్రం ఏమను కుంటారు? అని వాళ్ళమ్మ ఏమన్నా నచ్చచెప్పక పోతే “మనకున్న ఈ ఆస్తంతా బాగా చూసుకోడానికి చదువెందుకమ్మా? తెలివి చాలదా? సీతకు నేనంటే చాలా ప్రేమ. తన ప్రేమని కాదని మామ య్య ఆమె బాధపడే పని ఏదీ చెయ్యడు. ఇంక వేరేవారి గురించి మనం ఎందుకు ఆలోచించాలీ? మనకి అవసరమైనపుడు వారేమ న్నా మనకు సహాయం చేస్తారా?” అని తెలివిగా సమాధానం చెప్పే వాడు. కానీ తండ్రి మాత్రం మౌనంగా వూరుకోలేక పోయేవాడు. కొడుక్కి బాగా చదువు అబ్బ కపోతే బావమరిది వేరే అల్లుడిని తెచ్చుకుంటాడెమో, ఆస్తి ఎక్కడ చేజారిపోతుందో అని భయపడే వాడు. కానీ సీతామహాలక్ష్మి, సూర్యనారాయణ వరప్రసాదు మాత్రం ఇవేమి పట్టించుకునేవారు కాదు. వాళ్ళ లోకమే వాళ్ళది. ఒక్క ప్రాణంగా తిరిగేవారు. ఆడుకునేవారు. కాలం గడిచి వయసు వస్తున్న కొద్దీ సూర్యనారాయణ వరప్రసాద్ కి సీతామహా లక్ష్మి అంటే ప్రేమ ఇంతై, అంతై అన్నట్లుగా పెరిగిందే కానీ తరగలేదు. కానీ చదువంటే మాత్రం కొంచెం కూడా ధ్యాస పుట్టలేదు. పొలం పనులు, ఆస్తి వ్యవహారాల్లో మాత్రం బోలెడంత ఆసక్తి చూ పించేవాడు. ఒక్కగానొక్క కొడుకు, బాగా చదువు కుంటే బాగుం టుంది. కానీ చదువు బాగా అబ్బకపోయినా, పోనిలే కనీసం అన్ని పనులు చక్క దిద్దగల సమర్ధత వుంది,ఆస్తి అజమాయిషి చేయ గల శక్తి వుంది అని తండ్రి సరిపెట్టేసుకున్నాడు.

పదోక్లాసు అయినతర్వాత ఆ పల్లెటూర్లో వున్న జూనియర్ కాలేజీలో ఇంటర్ పూర్తిచేసాడు సూర్యనారాయణ వరప్రసాదు. అప్పుడు సీతామహాలక్ష్మి ఎనిమిదో క్లాసు చదివేది. ఇంటర్లో పాస యినట్లు తెలిసిన పదిరోజులకి సూర్యనారాయణ వరప్రసాదు ఇంట్లోంచి పారిపోయాడు. తనకు చదువుమీద ధ్యాస లేదనీ, జీవి తంలో పైకి రావాలంటే చదువొక్కటే మార్గం కాదని, తనకి ఆసక్తి వున్న రీతిలో తను పైకి వచ్చి తన సమర్ధతని నిరూపించుకోగలిగే రోజున తనంతటతానే తిరిగి వస్తానని, అంతవరకూ తన గురించి అనవసరంగా వెతకద్దని తల్లితండ్రులిద్దరికీ ఒక వుత్తరం రాసిపెట్టి వెళ్ళాడు. “నువ్వంటే నాకు చాలా ఇష్టం సీతా! నన్ను మర్చిపోకు. జీవితంలో ఏదన్నా సాధించి నీకోసం నేను మళ్ళీ తిరిగి వస్తాను. అంతదాకా నాకోసం వేచిచూడు” అంటూ సీతామహాలక్ష్మికి వెళ్ళే ముందు చెప్పాడు. ఇదంతా ఎందుకు చెప్తున్నాడో ఆమెకు అర్ధం కాలేదు. తెలిసీ తెలియనట్లు ఏదో అర్ధం అయినా ఇలా చేస్తాడని మాత్రం నిజంగా వూహించలేకపోయింది. తల్లిదండ్రులు, అత్తయ్యా, మావయ్యా వెతకని చోటులేదు. వున్న ఒక్క వారసుడు దూరం అయ్యాడని బాధపడినా, గుండెను ఎలాగో రాయి చేసుకుని ఆస్తిని శత్రువులు ఎక్కడ కాజేస్తారో అని తండ్రి ఇంకా అతి జాగ్రత్తగా వ్యవహారాలు నడపడం మొదలు పెట్టాడు. వున్న ఒక్క బిడ్డ దూరం అయ్యాక ఎంత సంపద వుండి ఏం లాభం అని తల్లి మనోవ్యధ చెందేది. మేనల్లుడు ఏమైనాడో, ఎక్కడున్నాడో అని

# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*
*Manish Parikh*

**908-420-1784**

www.manishtaxiandlimo.com
*Safe and courteous drivers with over 10 years experience*
*All major credit cards accepted*



- Airport Services to JFK, Newark, Laguardia Philadelphia and other airports
- Casino Trips to Atlantic City, NJ, Foxwoods and Mohegans, CT
- US and Canada sight seeing Tour Packages (includes Washington D.C., Hershey Park, PA. New York City, Niagara Falls etc)
- Weddings, Sweet 16, Social and Bachelor Parties group transportation.

www.manishtaxiandlimo.com
manish@manishtaxiandlimo.com










# KRISHNA TOURS & TRAVELS

*Latest Models for Comfort & Convenience*
*Manish Parikh*

**908-420-1784**



ALL AIRPORTS AND CASINO TRIPS
SIGHT SEEING TOUR PACKAGE
FOR NEW YORK, WASHINGTON D.C.
NIAGARA FALLS
AND MANY OTHER DESTINATIONS
NEW YORK NIGHT LIFE
SWEET 16 & GIRLS/LADIES NIGHT OUT
SOCIAL & BACHELOR PARTIES

www.manishtaxiandlimo.com manish@manishtaxiandlimo.com

*Safe and courteous drivers with over 10 years experience*

మేనత్త బాధపడేది. ఇలాంటి చదువు, సంధ్య లేని ఆకతాయి వెధవకు నా పిల్లని చచ్చినా ఇవ్వను, అంతదాకా రాకుండా ముందే ఇలా అవటం ఒక విధంగా మంచే జరిగిందని మేనత్త మొగుడు సరిపెట్టుకున్నాడు. సీతామహాలక్ష్మి మాత్రం తెగ బాధ పడింది, బెంగపెట్టుకుంది. ఏదో అర్ధం కాని పొడుపుకథల భాషలో ఏదో చెప్పావు కానీ నీ మనసులో మాట నాకర్ధం అయ్యేలా విడమరిచి స్పష్టంగా చెప్పనేలేదు. నాకంత తెలికగా ఏదీ అర్ధం కాదని నీకు తెలీదా అనుకుంటూ అనుక్షణం బాధపడేది. కానీ మనసులో ఎంత కల్లోలంగా వున్నా చదువుమాత్రం ఆపలేదు. మంచి మార్కులతో పాసవుతూ డిగ్రీ పూర్తిచేసింది. కూతురు హైస్కూల్ పూర్తిచేసి ఇంటర్లో చేరినప్పటినుండి వాళ్ళ నాన్న వివాహ ప్రయత్నాలు మొదలుపెట్టాడు. రాజకుమార్తెలాంటి తన కూతురు ఏ ఇంటికి వెళుతుందో, ఆమెతో పాటు వచ్చే అనంతమైన ఆస్తికి ఆశపడి ఏ అనర్హుడు పొరపాటున ఆమె మెళ్ళో ఆ మూడుముళ్ళు వేస్తాడో అని ఆయన తెగ బెంగపడేవాడు. ఆస్తికోసం కాకుండా తన కూతురు కోసం నిజమైన ప్రేమతో వచ్చే నిజాయితీపరుడు ఎలా దొరుకుతాడా అని చాలా మధనపడేవాడు. తన మేనల్లుడే కనక వుండివుంటే బయటి సంభందాలు వెదికే కష్టమే తనకి వుండేదికాదు. పుట్టిల్లు, అత్తిల్లు ఒకటే అయి కూతురు కూడా సుఖపడేది అని తల్లి అస్తమానం బాధపడేది. చెల్లెలు, బావ మరిది మేనకోడలికి పరాయి సంభందాలు చూస్తున్నారని తెలిసి సూర్యం తండ్రి చాలా బాధపడ్డాడు. ఆస్తి పరాయి ఇంటికి ఎక్కడ పలాయనమవుతుందో అని భయపడినా కొడుకే దగ్గర లేనప్పుడు ఇంక ఏమనుకొని ఏం లాభం అని అతి కష్టం మీద మౌనం వహించాడు. కొడుకు దగ్గర లేడే అని బాధపడనా, చిన్నప్పటినుంచి కోడలు అని ఆశలు పెంచుకున్న కోడలుకు పరాయి సంబంధాలు చూస్తున్నారే అని చింతించనా, అసలు వీడేమైపోయాడో అని బెంగ పడనా అని సూర్యం తల్లి తెగ మనోవ్యధ చెందేది. వీళ్ళందరికంటే వేయిరెట్లు ఎక్కువ బాధపడేది సీతామహాలక్ష్మి. నువ్వెక్కడున్నావో తెలీదు, ఎప్పుడు వస్తావో తెలీదు, ఒకవేళ వచ్చినా నీ మనసులో నేనింకా వున్నానో లేదో కూడా తెలీదు, నీకోసం ఎన్నాళ్ళని వేచి చూడను? నువ్వు వచ్చే దాకా ఆగమని వీళ్ళందరికీ ఎలా చెప్పను? అంతదాకా వీళ్ళ ప్రయత్నాలని ఎలా ఆపను? అనుకుంటూ అనుక్షణమూ, పాపం, వ్యధ చెందేది. కానీ ఆమెకు సహాయం చేయటానికన్నట్లుగా ఆ దేవుడు సంకల్పించినట్లు, ఏదో దైవ సంకల్పం వలన సీతా మహా లక్ష్మికి ఏ సంబంధమూ కుదరలేదు.

ఇంతలో హఠాత్తుగా ఒకరోజు సూర్యం వచ్చాడన్న శుభవార్త వూరంతా గుప్పుమంది. ఇన్నాళ్ళూ సూర్యం అమెరికాలో వున్నాడనీ, ఏదో బిజినెస్ చేస్తూ లక్షలు ఆర్జించాడనీ అందరూ చెప్పుకోసాగారు. చదువు,సంధ్యా లేక ఎందుకూ పనికి రాకుండా ఇంట్లోంచి పారిపోయాడని కొడుకుని చూసి సిగ్గుపడిన తండ్రి ఇప్పుడు ఆస్తి పరుడై, అమెరికాలో అందలాల నుండి దిగివచ్చిన కొడుకుని చూసి గర్వం తో ఛాతీ విరుచుకున్నాడు. నా ప్రార్ధనలు ఆ దేవుడు విన్నాడు, ఆలస్యం కాకముందే సూర్యాన్ని తన దగ్గరకు తిరిగి పంపాడని సీత మురిసిపోయింది. ఇదంతా అసలు ఏమిటో, ఎంతదాకా నిజ మో అని ఆమె తండ్రి అనుమానపడ్డాడు. ఆమె తల్లి, సూర్యం తల్లి మాత్రం నిజంగా చాలా సంతోషించారు. అమెరికా నిజంగా వెళ్ళినా, వెళ్ళక పోయినా ఇన్నాళ్ళకి తన కొడుకు సమర్ధుడై తిరిగి వచ్చా డు, అందరిలాగా పెళ్ళి పేరంటం చేసి తన మేనకోడలిని సలక్షణంగా తమింటికి శాశ్వతంగా కోడలిగా తెచ్చేసుకోవచ్చని సూర్యం తల్లి తెగ మురిసిపోయింది. ఆడపిల్ల తండ్రి


**With Compliments from:**

Cosmic

Stone & Tile Distributors

475 Jersey Avenue, New Brunswick, NJ 08901

Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
(908) 822-1181

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

కాబట్టి బావ మరిదే తన దగ్గరకు వచ్చి తన పిల్లను కోడలిగా చేసుకోమని అడుగుతాడని ఆశపడిన సూర్యం నాన్న ఆశ్చర్యపోయేలా సీత తండ్రి పిల్ల పెళ్ళిసంబంధం గురించి అడగటానికి బావమరిది ఇంటికేమి వెళ్ళలేదు. కానీ అందరూ ఆశ్చర్యపోయేలా సూర్యమే మేనత్త ఇంటికి వచ్చి సీత గురించి అడిగాడు. "నేను ముఖ్యంగా సీత గురించే వచ్చానత్తా, జీవితంలో పైకి వచ్చి ఆర్జనాపరుడవటానికి చదువొకటే ముఖ్యం కాదని నిరూపించడానికి అప్పుడలా వెళ్ళిపోయాను. నా పట్టుదల, శ్రమకు అదృష్టం కూడా తోడైంది. అమెరికాలో బిజినెస్ మొదలెట్టాను. దేవుని దయవల్ల బాగానే నడుస్తోంది. మీ అందరి ఆశీర్వచనాలతో సీతను పెళ్ళి చేసుకుని వెంటనే నాతోపాటు అమెరికాకి తీసుకు వెళదామనుకుంటున్నాను" అన్నాడు సీత అమ్మ, నాన్నలతో మెల్లిగా. వద్దనటానికి వారికి ఏమి కారణం కనిపించలేదు. మేనల్లుడు చెట్టంత అయ్యాడు, అమెరికా వెళ్ళి ఎర్రగా బుర్రగా తయారయ్యాడు, బాగా సంపాదిస్తు న్నాడట, ఇప్పుడు తను వప్పుకుంటే ఈ పెళ్ళవుతుంది, దాంతో తమ ఆస్తి పిల్లతో పాటు బయటకు పోదు సరికదా, సూర్యంతో పాటు రెండు వైపుల ఆస్తి తన పెత్తనం కిందికే వస్తుంది అను కుంటూ సీత నాన్న కూడా వాళ్ళ పెళ్ళికి తేలికగానే వొప్పేసు కున్నాడు. బావమరిది స్వయంగా తనంతట తాను పిల్లనిస్తామని తమింటికి వచ్చి అడగలేదని మనసులో వెలితిగా వున్నా, మేన కోడలి రూపంలో సాక్షాత్తూ ఆ అష్టలక్ష్మీ దేవి తమింటికి వస్తోందని గ్రహించి సూర్యం నాన్న కూడా ఏమి అనకుండానే ఈ పెళ్ళికి వప్పుకున్నాడు.

అదీకాక సూర్యం పట్టుదల సంగతి తెలుసు. ఇన్నేళ్ళ తర్వాత ఇంటికి వచ్చిన కొడుకు, ఇప్పుడు పెళ్ళి విషయంలో వ్యతిరేకిస్తే మళ్ళీ వెళ్ళిపోతాడెమో అని భయపడ్డాడు కూడా. సూర్యం ఏకాంతంలో సీతని అడిగాడు, "సీతా! నీకిష్టమేనా? బలవంతం ఏమి లేదుగా" అని. "ఏమిలేదు, నాకిష్టమే" అంది మనస్ఫూర్తిగా సీత, తలవంచుకుని మెల్లిగా. ఇన్నేళ్ళ అతని జీవితం గురించి వేయి ప్రశ్నలు అడగాలని వున్నా కుతూహలాన్ని బలవంతంగా ఆపుకుంది. అంతే! రంగరంగ వైభోగంతో వాళ్ళ పెళ్ళి బ్రహ్మాండంగా జరిగిపోయింది. ఒక పది రోజుల్లో సీత సూర్యంతో పాటు అమెరికా వచ్చేసింది.

(మిగతాది వచ్చే సంచికలో)

## జ్ఞానమే లక్ష్యముగా

గవరసాన సత్యనారాయణ

**వేదము అంటే జ్ఞానము**. భారతీయప్రజల సంస్కృతి, జీవించే విధానము వేదాలపై ఆధారపడి ఉన్నాయి. క్రీస్తుకి పూర్వం 1700 సంవత్సరాల నుండి, వేదాలు ప్రజలకు జ్ఞానాన్ని ప్రసాదిస్తున్నాయి. వేదకాలం నాటికే, యజ్ఞాలుచేసే సమయములో, క్షేత్ర గణితమును యాగశాలల నిర్మాణానికి వాడేవారు. సూర్యగ్రహణము, చంద్రగ్రహణము ఎప్పుడు వస్తుందో ఖగోళమును అభ్యసించిన పండితులు లెక్కలు కట్టి చెప్పేవారు. వేదకాలంలో గణితము, ఖగోళము, సంస్కృతభాష వ్యాకరణము, తర్కము మొదలగునవి ప్రచారములో ఉన్నాయి. ఆర్యభటుడు (476-550 క్రీస్తు తరువాత), వరాహమిహిరుడు (505-587 క్రీ.త.), బ్రహ్మగుప్తుడు (597-668 క్రీ.త.), భాస్కరుడు-1 (600-680 క్రీ.త.), గణితశాస్త్రవేత్త అయిన మహావీరుడు ( క్రీ. త. 9వ శతాబ్దము), భాస్కరాచార్య(1114-1185 క్రీ.త.) గణిత విభాగాలలో కొత్త విషయాలను కనిపెట్టిన మహానుభావులు వీరు. ఆ రోజులలో జ్ఞానమే ప్రధానముగా భారతీయుల జీవనం కొనసాగింది. దేశములో ఉన్న రత్నరాసులను, బంగారునగలను, బంగారునాణెంలను దోచుకుని పోవుటకు, విదేశీప్రభువులు భారతదేశముపై దండెత్తారు. కాలక్రమేణ, భారతదేశము విదేశీయుల పరిపాలనలోనికి వచ్చింది. జ్ఞానసంపాదన పక్కనబెట్టి, 'బ్రతికి ఎలా బట్టకట్టాలా?' అన్న దుస్తితికి ప్రజలు దిగజారిపోయారు. భారతదేశానికి స్వతంత్రం 1947 సంవత్సరంలో వచ్చినా, ప్రజల బ్రతుకులలో మెరుగు కనిపించలేదు. ఈ దుస్తితికి కారణం, జ్ఞానములేక పోవుటయే కారణమని గ్రహించి 2005 సంవత్సరములో ప్రధాని మన్మోహన్ సింగ్ గారు 'నాలెడ్జ్ కమిషను' ఏర్పాటు చేసారు.

**జ్ఞానాన్ని ఎలా పెంచాలి?:** జ్ఞానమును పరోక్షముగా (పుస్తకాలు చదివి) గాని, ప్రత్యక్షముగా (అనుభవపూర్వకముగా) సంపాదించవచ్చు. నాలెజ్ కమిషన్ ను 'భారతదేశాన్ని జ్ఞానపూరిత దేశముగా ఎలా చేయాలి?' అన్న ధ్యేయముతో ఏర్పాటుచేశారు.



# *Would you like to straighten your smile?*

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA
**and many more**

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

**Must present this ad at consultation. Not valid with any other offer or prior services.**
**offer expires July 31, 2011**

నాలెజ్ కమిషను వారు శ్యాం పిట్రోడా గారి నాయకత్వములో పలుసూచనలను చేసారు. వారు చేసిన సూచనలు ఇవి:
1) జ్ఞానము అందరికీ అందుబాటులో ఉండాలి, 2) జ్ఞానాన్ని ఉపదేశించే సంస్థలను పెంచాలి, 3) జ్ఞానాన్ని వృద్ధిచేసే వాతావరణంను కల్పించాలి, 4) జ్ఞానాన్ని ఉపయోగించి నిరంతర అభివృద్ధికి సాధన చేయాలి, 5) జ్ఞానాన్నిఉపయోగించి ప్రజలకు సేవచేయాలి.

**అందుకోండి జ్ఞానము**: ఆనాటికీ, ఈనాటికీ కులాల ప్రసక్తి పోలేదు. ఆనాడు బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు అనే నాలుగు వర్ణాలుగా జనులను విభజిస్తే, ఈనాడు, షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు, వెనుకబడినకులాలు, మిగిలినకులాలు, అని విభజించి, చదువులలో, ఉద్యోగాలలో, షెడ్యూల్డు తెగల షెడ్యూల్డు కులాల, వెనుకబడినకులాలవారికి ప్రత్యేక సదుపాయాలను కలుగచేసారు. అయినా షెడ్యూల్డుతెగలు, షెడ్యూల్డుకులాలు, వెనుకబడిన కులాలవారి పరిస్థితి మెరుగుపడలేదు. దానికి కారణం జ్ఞానము లేకపోవుటయే! నాలేజ్ కమిషను వారి సూచనల వల్ల దేశములో జ్ఞానము పెరిగిందో, లేదో తెలిపే సంస్థలు లేవు. ప్రభుత్వం చేతిలో బడ్జెట్ ఉంది కాబట్టి, విద్యకోసం ఎక్కువ డబ్బును ఖర్చు చేస్తున్నారు. విద్యకోసం కేటాయించిన డబ్బు, ఎంత వరకు జ్ఞానాన్ని పెంచిందో ఎలా తెలుస్తుంది?

**జ్ఞానాన్ని ఉపదేశించే సంస్థలు:** 'చదువుకొనుటకు హక్కు' అనే శాసనం 2009 సంవత్సరంలో భారతప్రభుత్వం రూపొందించింది . ఈశాసనం వల్లన 6 నుండి 14 సంవత్సరాల మధ్యన ఉన్న పిల్లలకు ఉచితంగా, తప్పనిసరిగా, దగ్గరగా ఉన్న బడిలో చదువుకొనుటకు వీలు కలిగింది. భారతదేశములో 2009 సంవత్సరంలో 7,59,686 ప్రాధమిక పాఠశాలలు ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ లో 1,44,379, మధ్యప్రదేశ్ లో 81,966, ఆంధ్రప్రదేశ్ లో 64,401 ప్రాధమికపాఠశాలలు ఉన్నాయి. మిగిలిన రాష్ట్రాల వివరాలు తెలుసుకోదలచినవారు 'ఆల్ ఇండియా స్కూల్ ఎడ్యుకేషన్ సర్వే వారి వెబ్ సైట్' ను చూడాలి. ఉన్నత ప్రాధమిక పాఠశాలలు 2,19,451 ఉన్నాయి. హైస్కూల్స్ 117,006, హయ్యర్ సెకండరీ స్కూల్స్ 43,869 ఉన్నాయి. విశ్వవిద్యాలయాల్లో చదువుకొనుటకు వీలుగా, 2009-2010 విద్యాసంవత్సరంలో, 504 యూనివెర్సిటీలు, 25,951 కాలేజీలు ఉన్నాయి. ఇవేకాక


This Page is sponsored by Pediatric and adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

*Board Certified in Pediatrics*
*Experienced and individualized care*

Daytime, evening, or weekend appointments available

*On call 24 hours a day, 7 days week for emergencies*
*Free pre-natal consultation*
*Most insurance plans accepted*

Attending pediatrician at:
*Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center*
*JFK Medical Center ▪ Somerset Medical Center*

*▪ Two convenient locations ▪*

*676 Route 202-206 North, Building 2*
*Bridgewater, New Jersey*
*(908) 927-1155*

*1667 Oak Tree Road*
*Edison, New Jersey*
*(908) 927-1155*

# SUMA FOODS

**Teluguvaari Abhimaana Ruchi**

Quality, Taste and Service

Ganesh Murti





Snacks & Sweets by mail
For all your festival needs
Bobbatlu, Khaja, Kajjikaya
Mixture, Burelu and more

We ship anywhere in the world

Fine Indian catering (Veg/Non-veg)
Event planning & management
Welcome packs & Gift packs
On-site preparation for
Weddings, Munj and
other large events

1184 Cozzens Lane, North Brunswick, NJ 08902 **(732) 940-1300** **sumafoods.com**

## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

## Abrams, Hutchinson & Associates

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

సాంకేతికవిద్యను నేర్పుటకు పాలిటెక్నిక్లు, ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. ఇవికాక మెడికల్ కాలేజీలు ఉన్నాయి. కాలేజీలలో, విశ్వవిద్యాలయాలలో 1,36,00,000 మంది విద్యార్థులు ఉన్నతవిద్యను అభ్యసిస్తున్నారు. జ్ఞానము పెరగాలి అంటే ఇప్పుడు ఉన్న విద్యాసంస్థల సంఖ్యను పెంచాలి. విద్యాసంస్థలలో చేరే విద్యార్థుల సంఖ్య పెరగాలి. ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలలో చేరుటకు కొన్ని లక్షలమంది 'ఎంట్రన్స్ పరీక్ష' రాస్తున్నారు. వారందరికీ ఇంజన్నీరింగ్, మెడికల్ కాలేజీలలో సీట్లు లభ్యము కావటం లేదు. పరీక్షలు రాసి అర్హత సంపాదించిన వారందరికీ సీట్లు ఇవ్వాలి. అంటే ఇపుడున్న కాలేజీలను రెట్టింపు చేయాలి . అంతే కాదు, యూనివర్సిటీ విద్యను అభ్యసించిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలి. లేదా వారి కాళ్ళపై వారు నిలబడగలిగే శక్తిని ఇవ్వాలి.

ప్రాథమికవిద్య అన్ని రాష్ట్రాలలో ఒకే విధముగా లేదని ఇటీవల తెలిసింది. ప్రాథమికవిద్యార్థులు, కొన్ని రాష్ట్రాలలో, రోజుకి 2 లేక 3 గంటలపాటు బడిలో ఉంటున్నారని హిందూ దినపత్రికలో వార్త వచ్చింది. ఈ వ్యాసకర్త, ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న గొల్లప్రోలు గ్రామములో, రెండు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో గమనించినది ఏమిటంటే, అధ్యాపకులు వేళకు బడికి రారు. ఈ అధ్యాపకులెవ్వరు ఉద్యోగం చేస్తున్న గ్రామములో నివసించరు. చదువు చెప్పటము మాని, బస్సుకోసం, బడి మూయకుండా ముందు బయలుదేరతారు. అధ్యాపకులకు నాన్ టీచింగ్ విధులను ప్రభుత్వమువారు అప్పగించి చదువుచెప్పకుండా అడ్డుపడుతున్నారు. ఎలక్షన్లు వచ్చినపుడు రకరకాల విధులను చేయాలని ప్రభుత్వం శాసిస్తుంది. పిల్లలకు పాఠము చెప్పవలసిన అధ్యాపకులు, పాఠములు చెప్పకుండా నాన్ టీచింగ్ విధులను నిర్వహిస్తున్నారు. ఈవిషయము అధ్యాపకసంఘునేతలకు తెలిసినా, వారు పట్టించుకోరు. ప్రభుత్వ అధికార్లకు, అధ్యాపకులకు, 'బడికి వస్తున్న విద్యార్థులు, 'మన పిల్లలు, వీరికి పాఠము చెప్పాలి' అనే స్పృహ లేదు. దీనికి విరుగుడు ఏమిటంటే అధ్యాపకులను పాఠములు చెప్పుటకే ఉపయోగించాలి. నాన్ టీచింగ్ పనులు చెప్పరాదు. ఉద్యోగము లేక పలువురు బాధపడుతున్నఈరోజుల్లో, నిరుద్యోగులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి, ప్రభుత్వమునకు అవసరమైన పనులను చేయించుకోవచ్చు.

జ్ఞానమును పెంచే కాలేజీలలో, విశ్వ విద్యాలయాలలో మెరిట్ (జ్ఞానము) కన్నా, ధనానికే పట్టు ఉన్నట్లు కనిపిస్తోంది. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, అధికధరకు లభిస్తున్న, మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ సీట్లను సంపాదించి, విద్యార్థులు ఆయా కాలేజీలలో చేరుతున్నారు. పెట్టిన పెట్టుబడికి తగిన లబ్ది పొందాలని, హెచ్చుజీతాలు చెల్లించినవారు, డాక్టర్లగా, ఇంజనీర్లగా తయారయిన వారు, తక్కువ జీతాలు ఇచ్చే ప్రభుత్వ ఆసుపత్రులలో కాని, సైన్యములో కాని చేరరు. ఫీజు ఇచ్చుకోలేని బీదరోగులకు వైద్యం చేయుటకు డాక్టర్లు, లంచాలు లభించని ఉద్యోగాలు చేయుటకు ఇంజనీర్లు, ముందుకి రారు. జ్ఞానమును అభివృద్ధి చేయుటే ప్రభుత్వ ఉద్దేశము అయినప్పుడు, డొనేషన్ ఇచ్చి, కాలేజీలలో చేరే పద్ధతికి స్వస్తిచెప్పాలి. కోరినవారికి అందరికీ, మెడికల్, ఇంజనీరింగ్ కాలేజీలలో సీట్లు వచ్చే ఏర్పాటు చేయాలి. యూనివర్సిటీల సంఖ్యను పెంచాలి.

**జ్ఞానాన్ని అభివృద్ధి చేసే వాతావరణం:** ప్రజలు అజ్ఞానులుగా ఉండి దేశ ప్రగతికి అడ్డుపడుతున్నారు. ప్రజల అజ్ఞానాన్ని తొలగించుటకు చాల సంస్థలు కృషి చేస్తున్నాయి . ఆంధ్రప్రదేశ్ లో 'జన విజ్ఞాన వేదిక' వారు, మిగలిన రాష్ట్రాలలో పలుసంస్థలు విజ్ఞానాన్ని పెంచుటకు కృషిచేస్తున్నాయి. మూఢనమ్మకాలను పోగొట్టి, విజ్ఞానమును పెంచినపుడే జ్ఞానపూరిత వాతావరణం ఏర్పడుతుంది. ***'ది నేషనల్ మిషిన్ ఆన్ లైబ్రరీస్ ఇండియా'*** అనే సంస్థను నాలెజ్ కమిషన్ వారి ప్రోద్బలముతో ఏర్పడింది. తొమ్మిదివేల లైబ్రరీలను ఆధునికంగా మార్చి, ఇంటర్నెట్ ద్వారా కలపి, అందరికీ పుస్తకాలు, సమాచారం అందుబాటులో ఉంచాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈపని చేయుటకు ఒక వెయ్యి కోట్ల రూపాయిలు ఖర్చు అవుతుందని అంచనా. పాఠశాలలలో, కాలేజీలలో, విశ్వవిద్యాలయాలలో ఉన్న లైబ్రరీలను బలపరచాలి. లైబ్రరీలలో విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు ఉంచాలి. సమాచారాన్ని అందించుటకు, దూరవిద్య (డిస్టెన్స్ ఎడ్యుకేషన్)ను నేర్చుకొనుటకు వీలుగా కంప్యూటర్లను, ప్రతి గ్రంథాలయంలో, ఏర్పాటుచేయాలి. **జ్ఞానాన్ని ఉపయోగించి నిరంతర అభివృద్ధి సాధన:** భారతదేశములో నూటికి యాభైమంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. వారి ఆదాయం తక్కువ. వ్యవసాయం వల్లన జాతీయ ఆదాయం(జి.డి. పి) 18.5 శాతమునకే పరిమతమై

# For the if in life®



**Employee Benefit Plans**
**Executive Benefit Plans**
**Pension & Profit Sharing Plans**
**401(k), 403(b), SEP, 412(i) Plans**
**Health Insurance**
**Business Buy Sell Insurance**
**Commercial Insurance**

**Life Insurance**
**Long-Term Care Insurance**
**Disability Income Insurance**
**IRA, Roth IRA & Annuities**
**Retirement Planning**
**Estate Conservation Strategies**
**Auto and Home Insurance**



**George Joseph**
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378

## MetLife®

**One Blue Hill Plaza, 2nd Floor**
**P.O Box 1666, Pearl River, NY 10965**
**www.joseph.metlife.com**
**Tel. : 845-620-3115**
**Cell. : 845-323-3666**

Get a Quote **FREE**

Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.

L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

ఉంది. తక్కువ దిగుబడి, ఉద్యోగాలు తక్కువగా ఉన్న వ్యవసాయరంగములో, జ్ఞానపూరిత మార్పులు తీసుకుని రావాలి. మనదృష్టి అంతా వ్యవసాయం అభివృద్ధి పైన పెట్టాలి.

కౌన్సిల్ అఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సి.ఎస్.ఐ.ఆర్.) వారు, దేశవ్యాప్తముగా రకరకాల పథకాలను నిర్వహించి, ప్రజలలో విజ్ఞాన్ని పెంచాలని ప్రయత్నము చేస్తున్నారు. సి.ఎస్.ఐ.ఆర్. వారి 'ప్రోగ్రాం ఆన్ యూత్ ఫర్ లీడర్ షిప్ ఇన్ సైన్స్' (సి. పి . వై . ల్ . ఎస్ _1999) పథకము ద్వారా, ప్రస్తుతము, యాభైమందికే ప్రయాణ ఖర్చులను ఇస్తున్నారు. వందకోట్ల ప్రజలు ఉన్నదేశములో, యాభైమందికే పథకమును పరిమితముచేస్తే, దేశానికి ఏవిధముగా లాభం? కనీసం వెయ్యిమందికి అయినా ప్రయాణపు ఖర్చులతో పాటు, దినఖర్చులను కూడా ఇవ్వాలి. ఈపథకాలే కాకుండా చాలా పథకాలను సి.ఎస్.ఐ.ఆర్. వారు నిర్వహిస్తున్నారు. నిరంతర అభివృద్ధిని సాధించాలీ అంటే నిరంతరముగా పరిశోధన (రిసెర్చ్ ) జరగాలి. ఆపరిశోధనా ఫలితాలు, నిత్యజీవితంలో ఉపయోగపడాలి. ఏదేశమైనా అభివృద్ధి చెందాలి అంటే నూతన ఆవిష్కరణలు (డిస్కవేరీస్) ఉండాలి. నూతన ఆవిష్కరణలను ఉపయోగించి పరిశ్రమలను స్థాపించాలి. నూతన పరిశ్రమలకు తగిన ప్రోత్సాహాన్నిప్రభుత్వం అందచేయాలి.

**జ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు సేవచేయుట:** ఆధునికవిజ్ఞానాన్ని వినియోగించి, తాగే నీరు స్వచ్ఛమైనిదా, కాదా ప్రజలకు తెలియచేయాలి. పీల్చేగాలిలో కలుషితపదార్థాలు ఉన్నాయా? తినే తిండి ఆరోగ్యమైనదేనా? రోగాలు తగ్గటానికి వాడే మందులు నకిలీమందులా? ఈ విషయాలను ప్రజలకు తెలియచేయాలి.

**జ్ఞానమే లక్ష్యముగా:** రాజస్తాన్ రాష్ట్రములో పల్లెటూర్ల నుండి నాయకులను ఒకచోట చేర్చి, వారికి పారిశుధ్యం, ఆరోగ్యం, ఆహారం గురించి తెలిపే ప్రాజెక్టును నడిపారు. దానివలన ప్రజలలో మార్పు వచ్చింది. 'రాష్ట్రీయ గౌరవ గ్రామ సభ పురస్కార్' ను పొందిన గ్రామపంచాయతికి పది లక్షల రూపాయలను బహుమతిగా ఇస్తారు. అయితే జ్ఞానమును పెంచే సూచనలు గాని , విజ్ఞానాన్ని ఉపయోగించి పంచాయతివారు తీసుకున్న చర్యల గురించి 'మినిస్ట్రీ అఫ్ పంచాయత్' వారు పట్టించికున్నట్లు లేదు. పల్లెటూర్లలో ప్రజల ఆరోగ్యమును చూసేవారు లేరని అందరికి తెలుసు. పల్లెప్రజలంటే చిన్న చూపు చూసే ప్రభుత్వమిది. పల్లెల్లో యెమ్.బి.బి.యెస్. చదివిన డాక్టర్లకు బదులు, బి.యెస్సి. చదివిన వారికి ప్రజల ఆరోగ్యం కాపాడే నిమిత్తం ఉద్యోగాలు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం ప్రతిపాదన చేసింది. పార్లమెంటుకమిటీ వారు ఒప్పుకోలేదు. పల్లెల్లో ప్రజల ఆరోగ్యం సంరక్షించాలి అంటే ప్రస్తుతం ఉన్న మెడికల్ సీట్లు రెట్టింపు చేసి, డొనేషన్ కాలేజీలు లేకుండా చేసి, పల్లెల్లో యెమ్.బి.బి.యెస్. చదివిన డాక్టర్లు, మూడు సంవత్సరాలు పనిచేయాలని నిర్బంధం చెయ్యాలి.

దేశములో పవర్ కట్ లేని రోజు లేదు. కొన్నిపరిశ్రమలు విద్యుత్ లేక మూతపడ్డాయి. పరీక్షలసమయంలో కరెంటు లేక, విద్యార్థులు చదువుకు ఆటంకం వచ్చినట్లు వార్తలు వెలువడుతున్నాయి. సౌరశక్తితో విద్యుత్ శక్తి లోపాన్ని సరిదిద్దవచ్చు. విజ్ఞానాన్ని ఉపయోగించి 'పవర్ కట్' లను నివారించవచ్చు. రాబోయే యుగము యువతకు చెందుతుంది. చదువుకున్నవారిని, చదువులేని వారిని, ఒకేలా, నిరుద్యోగము బాధపెడుతున్నది. యువకులందరికీ ఉద్యోగాలు ఇచ్చి గాని, ఏదైనా వృత్తిని చేపట్టి స్వయంపోషకులుగా ఉండేలా, ప్రభుత్వము చర్యలు చేపట్టాలి.

జ్ఞానమును పెంచి ప్రజలకు సేవచేయాలని ప్రభుత్వనాయకులు కోరాలి. ఓట్లతోనే నాయకులయ్యేవారు, జ్ఞానమును పెంచితే వారికి ఎక్కువ ఓట్లు లభిస్తాయా? ధనమును పంచినట్టుగా (డైరెక్టు కేష్ ట్రాన్స్ ఫర్ పథకము), జ్ఞానమును పంచలేము.

**'ఇది నాదేశము, నాప్రజలు'** అన్న భావన నాయకులకు ఉన్నపుడే దేశము అభివృద్ధి చెందుతుంది. ప్రజలు చైతన్యవంతులై, ఎవరైతే జ్ఞానాన్ని పెంచి దేశప్రగతికి తోడ్పడతారో, వారినే నాయకులుగా ఎన్నుకోవాలి.

**References:**


1. http://www.brainyquote.com/quotes/topics/topic_knowledge.html#GWXIJQRqIw2WTXCf.99
2. https://en.wikipedia.org/wiki/Knowledge
3. HIGHER EDUCATION IN INDIA - Issues related to Expansion, Inclusiveness, Quality and Finance.
4. http://www.ugc.ac.in/oldpdf/pub/report/12.pdf

5. Emerging Power India. Stephen P. Cohen, Brookings Institution Press, 2001.
6. *Science in Ancient India. Subhash C. Kak. http://www.ece.lsu.edu/kak/a3.pdf*
7. *http://aises.nic.in/home. SEVENTH ALL INDIA SCHOOL EDUCATION SURVEY.*
8. *The Right of Children to Free And Compulsory Education Act, 2009*
9. *Number of hours* spent in primary school. http://www.thehindu.com/news/national/assam-kids-spend-just-over-2-hours-at-primary-school/article4718956.ece
10. Jana Vignana Vedika. http://jvv.org.in/
11. Scientific awareness rising in India by Archita Bhatta. http://www.scidev.net/en/news/scientific-awareness-rising-in-india-1.html
12. Human Resource Development Group. Council of Scientific and Industrial Research. http://csirhrdg.nic.in/
13. HEALTH AND SANITATION TRAINING PAYS OFF IN JAIPUR. http://indiasanitationportal.org/17152
14. Guidelines for Rashtriya Gaurav Gram Sabha Puraskar. http://www.panchayat.gov.in/home/asset_publisher/jSJjtaEw0XxM/content/c-guidelines-for-rashtriya-gaurav-gram-sabha-puraskar
15. Parliamentary panel raps rural healthcare plan. http://newindianexpress.com/nation/article1514620.ece
16. Power Cuts in India. http://powercuts.in/

## ఆడపిల్ల తండ్రి

**కొమరవోలు సరోజ**

"పూర్వం అల్లుడంటే ఎంతగౌరవించేవారండీ, రోజులు మారిపో యాయి. ఆడ పిల్లల తల్లిదండ్రులే ఛాలా అదృష్ట వంతులు, వెనుక టి కాలంలో మగ సంతానం లేకపోతే చాలా దుఃఖ పడేవారు దాని కితోడు "పుత్రులు లేని వారికి పున్నామ నరకం" అనే నానుడి కూడా ఒకటుండేది . ఈ కాలం అంతా ఆడ పిల్లల కాలం, మగ పిల్లలు లేరని చింత పడే వాళ్లెవ్వరూ లేరిప్పుడు. “ఆడ పిల్లలు లేని వాళ్ళకే ఆ బాధలన్నీ" కళ్ళు చెమర్చాయి అహల్య గారికి.

"చేసేదేముందిలెండి అహల్యగారు, కనీసం మీకు కొంత గాకపోతే కొంతైనానయమే, ఇద్దరు కొడుకులుండటం కూడా అదృష్టమే" చెప్పింది పద్మావతమ్మ. వాళ్ళిద్దరూ ఒకటే బిల్డింగులో ఎదురు బొదురు అపార్ట్ మెంట్లలో ఉంటారు విజయవాడలో. ఒకరి కష్ట సుఖాల్లో మరొకరు పాలు పంచుకుంటూ ఊరట పొందు తూ, ఆత్మీయంగా మసులుకుంటారు. అహల్య గారి భర్త కుటుం బరావు గారు. పద్మావతమ్మ గారి భర్త సత్యమూర్తి గారు ఇద్దరూ కూడా మంచి స్నేహితులే, వాళ్ళిద్దరూ స్కూల్ టీచర్లుగా ఉద్యోగం చేసి రిటైర్ అయ్యాక వచ్చిన పెద్ద మొత్తంతో చక్కటి ఇల్లూ వాకిలీ, దానికి సరిపడే వస్తు సామాగ్రీ అమర్చు కున్నారు.

అహల్య గారి పెద్దబ్బాయి వసంతరావు హైదరాబాద్ లో స్టిర పడ్డాడు. పండగలకి, పబ్బాలకి మాత్రమే ఫోన్ చేస్తాడు. అతనె ప్పుడు చూసినా, మా అత్తగారు, మామగారు, మరదళ్ళు బిజీగా వున్నాం అంటాడు. అతని భార్య అతనికంటే ఎక్కువ సంపాది స్తుందని, అంచేత తానే వాళ్ళ కుటుంబంతో పప్పులో ఉప్పులా కలిసిపోయానని చెబుతుంటాడు. అంతేకాక అతని అత్తింటి వారం దరూ ఎప్పుడూ వీళ్ళ ఇంట్లోనే ఉంటారు. ఎప్పుడైనా ఒకసారి పొర పాటున కుటుంబరావు దంపతులు వెళితే , గెస్ట్ మాదిరి ఒక్క పూట అంటే ముమ్మాటికీ ఒక్కపూటే భోజనాదు లతో గౌరవించి, నాలుగ్గంటలకు కాఫీకుడా ఇచ్చేసి, అమ్మా, నాన్నా టాక్సీ వచ్చే సింది మరి మీరు బయల్దేరతారా? మాకు సినీమాకు టైం అట్టే లేదు. ఇలాంటి మాటలకు మొదట్లో కుటుంబరావు గారు విస్తు పోతే, అహల్య గారి ముఖం కత్తివేటుకి నెత్తురు చుక్క కరువైనట్లు పాలిపోయేది. క్రమక్రమంగా ఈ ధోరణికి అలవాటు పడి, కొడుకు ఆముక్క అనేలోపల వీరే ఇంక మేం వెళ్లి వస్తామనిచెప్పటం అలవాటు గా మార్చుకున్నారు.

ఆ మధ్య ఒక సందర్భంలో వసంతరావ్ తల్లితో చమత్క రించాడు, "అమ్మా, నా చిన్నప్పుడు మీరనుకునే వారు సరదా సామెతొకటి నీకు గుర్తుందో లేదో, కానీ నాకు బాగా గుర్తుంది: "అల్లుడు సర్వస్వతంత్రుడు, ఇల్లలకను, ముగ్గు పెట్ట, విస్తళెత్తన్". కుటుంబరావు గారు తన చిరునవ్వే సమాధానమనుకున్నారు, అహల్య గారు మౌనం వహించారు, కానీ మనస్సులో మాత్రం “అవునులే నాయనా! అడ్డాలనాడు బిడ్డకానీ, గడ్డాలనాడు కాదని ఊరికే అన్నారా? సుపుత్రా ! కొంప పీకకు" అనుకున్నారు.

ఇకపోతే వారి ముద్దుల కొడుకు చిరంజీవి రావ్ స్టూడెంట్ గా అమెరికా వెళ్లి మాస్టర్స్ అయ్యీ కాకముందే చికాగోలో యూని వర్సిటీ అఫ్ ఇలినాయిస్ లో పనిచేసే ఇద్దరు పిల్లలున్న ఓ తెల్ల చిలక ను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు. తల్లితో మరీ ఎక్కువ చనువు కావటం మూలంగా చెప్పాడు. "అమ్మా! నా భార్య

అమెరికా బ్రాహ్మణులనుకో, నీకు నచ్చుతుంది తప్పకుండా, తన పేరు కిమ్, కానీ నువ్వు కీర్తి అనుకో తన ఇంటిపేరు స్మిత్, శీతల అనుకో! పిల్లలకు డైపర్లు మార్చే పనికూడా లేదు. మేరీకి ఎనిమిదేళ్ళు, రాబర్ట్ కి ఆరేళ్ళు. నువ్వూ, నాన్నా మా పిల్లల్ని 'మణీ, రామూ' అని పిలవవచ్చు. నేను చాలా సంతోషంగా వున్నాను, మీరుకూడా లోకం పోకడ అర్థం చేసుకుని సంతో షించండి. "

పద్మావతమ్మ, సత్యమూర్తి దంపతులకు ఏకైక పుత్రుడు మహర్షి. అతను కెనడాలో మాస్టర్స్ చేసి, యూనివర్సిటీ అఫ్ టొరంటోలో సామాన్యమైన ఉద్యోగం చేస్తున్నాడు, అతనికి ఒక ఇండియన్ అమ్మాయి పరిచయమైంది. ఆపరిచయం ప్రణయంగా మారి పెళ్లి చేసుకున్నారు, ఇండియా వెళ్ళాక వైభవంగా పెళ్ళిచేసుకుందాం, ఇప్పుడు సింపుల్ వెడ్డింగ్ అని చెప్పింది. ఆడపిల్లా, మాజాకా! వెంటనే పెళ్లి అయిపోయింది. తరువాత ఒక ఏడాదికి ఇండియా వెళ్ళటం, పద్మవతిగారు పెద్దఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చెయ్యడం, ఒకసారి కొడుకు కాపురం చూసి రావటం అన్నీ బ్రహ్మాండంగా చకచకా జరిగిపోయాయి. పోతే, అంతకంటే మరీ త్వరగా ప్రళయం వచ్చింది. దానికి కారణం కొంతవరకూ ఆ అమ్మాయి, హెచ్చు శాతం ఆమె తండ్రి, ఓ పిసరు తల్లీ బాధ్యు లనుకోవచ్చు. మహర్షి భార్యపేరు ప్రాస. వాళ్ళకో పాప పుట్టింది. కూతురి పురిటికోసం వచ్చిన ఆ పెద్దమనుషులు బేబీ సిట్టింగ్ అంటూ ఏడాది మకాం వెయ్యటమే కాక, రోజుకో కొత్త సాకుతో మహర్షి బ్రతుకుదుర్భరం చెసేసారు "నీకివేళ అన్నం మిగల్లేదు. అని ఒక రోజు, ఈరోజు నీదె వంట డ్యూటీ అని, ఇంత చిన్న ఇంట్లోనా వుండేది, యింత సుత్తి కారు డ్రైవ్ చేస్తావా?" అసలు మా దద్దమ్మ నిన్ను ఎం చూసి ప్రేమించిందో నాకయితే అర్థం కాలేదు, అని తండ్రి నోటికొచ్చినట్లు పేలుతుంటే, అవును కదా! పక్కవ్వాళ్ళకి లెక్సస్, ఎదురు వాళ్లకి బి.యమ్.డబ్ల్యు అంటూ వాళ్ళ అమ్మ ఉవాచ. మహర్షి ఎప్పుడైనా ప్రాస కంటే ముందు యింటికొస్తే, లైట్ ఆపావానో, ఆపలేదనో కయ్యానికి కాలు దువ్వుతూ, అంతటితో ఆగకుండా "మా అమ్మాయిని ఇంటికి రానివ్వు, నీ పని చెబుతా! అంటూ మాట తప్పేవాడు కాదు. చిలికి చిలికి గాలివాన ఈ రకంగా కొన్నిసెలలు గడిచాయి, ప్రాస సమయం దొరికితే చాలు, యు లుక్ అగ్లీ, ఐ మేడ్ బిగ్ మిస్టేక్, నాకు నువ్వంటే ఇష్టం లేదు. విడాకులిచ్చేయ్ అని రభసచేయటంతో ... మహర్షికి తాము ఉంటున్న ఇల్లు అమ్మి ప్రాసకు సగం సమర్పించుకోక తప్పలేదు. త్వరలో తను బాగా ధనవంతుడిని పెళ్లి చేసుకో బొతున్నదని కూడా హెచ్చరించి, పాపని నిర్దాక్షిణ్యంగా అతని భుజం మీదనుండి బలవంతంగా లాక్కెళ్ళింది.

జీవితంలో మహర్షి ఏమాత్రం ఉహించని అవాంఛనీయమైన సంఘటన. ప్రస్తుతం అతను చాలా ఆందోళనగా ఉన్నాడు. కొన్ని రోజులు ఇండియా వస్తే పరిస్తితి కొంత మెరుగు పడవచ్చని సత్య మూర్తి దంపతులు కొడుక్కి చెప్పారు. మళ్లీ పెళ్ళి, గిళ్ళి అన కుండా ఉంటె వస్తానన్నాడు, సరేనని మాట ఇచ్చారు.

పద్మావతమ్మ, సత్యమూర్తిలతోపాటు అహల్య, కుటుంబ రావులు కుడా మహర్షి రాక కోసం కళ్ళల్లో వత్తులు వేసుకుని నిరీక్షిస్తున్నారు.







తెలుగు జ్యోతి ప్రకటనదారులను ప్రోత్సహించండి ! ఆర్థిక పరిపుష్టి కి సహకరించండి !!

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- *Tax Planning and Preparation*
- *Accounting and Auditing Services*
- *New Business Setup*
- *Financial Statements: Compilations, Reviews & Audits*
- *Sales Tax and Payroll Tax Returns*
- *Financial and Compliance Services for Government Programs*
- *For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits*

*CALL ME AT 732-539-0924*

# విజ్ఞాన విదుషి మణి 'మాలతీ చందూర్'

డాక్టర్ తన్నీరు కళ్యాణ్ కుమార్, తెనాలి (ఇండియా)

తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన మహిళ రచయిత్రులలో మాలతీ చందూర్ అగ్రగణ్యురాలు. నవలా రచయిత్రిగా, కథకురాలిగా, ప్రముఖ కాలమిస్ట్ గా తెలుగు పాఠకలోకానికి ఈమె సుపరిచితురాలు. 1987లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు, 1993లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు, కలకత్తాకు చెందిన భారత భాషా పరిషత్ అవార్డు, తెలుగు విశ్వ విద్యాలయ అవార్డు తదితర అవార్డులను మాలతీ చందూర్ అందుకున్నారు. రచయిత్రిగా చందూర్ కృషిని గుర్తించి ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు ఆమెకు గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసారు. కొన్ని దశాబ్దాల పాటు మధ్య తరగతి తెలుగు మహిళా లోకం పై, ఇతర పాఠకులపై ఆవిడ చూపిన ప్రభావం గణనీయమైనది. ఇంతటి స్ఫూర్తిదాయని, జ్ఞానదాయని, సలహాదాయని అస్తమయం సాహితీ లోకానికి తీరని లోటు.

మాలతీ చందూర్ చదువుకున్నది ఎస్.ఎస్.ఎల్.సి. దాకానే అయినా సమాజాన్ని, జీవితాన్ని ఆమె కాచి వడపోశారు. 1955వ సంవత్సరంలో వ్రాసిన '**చంపకం – చెద పురుగులు**' ఆమె తొలి నవల. ఆమె తొలినాళ్ళలో వ్రాసిన నవలలు ఎంతో ప్రాచుర్యం పొందాయి. '**హృదయనేత్రి**', '**ఆలోచించు**', '**రెక్కలు – చుక్కలు**', '**మనసులోని మనసు**', '**ఏమిటీ జీవితాలు**', '**లావణ్యం**', '**కాంచన మృగం**', '**భూమి పుత్రి**', '**మధుర స్మృతులు**', '**కలల వెలుగు**', '**శతాబ్ది సూరీడు**', '**శిశిర వసంతం**' తదితర పాతిక పైగా నవలలు ఆమె రచించారు. వ్యక్తులలోని భావావేశాలు, సామాజిక కట్టుబాట్లు, మానవ సంబంధాలు ఈ నవలల్లో ప్రతిఫలిస్తాయి. ఈ నవలలు చదువుతుంటే ఆమెకు రావాల్సినంత పేరు రాలేదేమో అన్పిస్తుంది. తెలుగులో చదివితీరాల్సిన నవలలో '**శతాబ్ది సూరీడు**' ఒకటని చెప్పవచ్చు. ఇది ఒక క్యాన్సర్ రోగి మీద నడిచే కథ. స్వప్న మాసపత్రికలో ధారావాహికగా వచ్చిన '**గౌతమీపుత్రి**' మాలతీ చందూర్ చివరి నవల.

మాలతీ చందూర్ తన జీవితంలో అత్యధిక భాగం మద్రాసులోనే గడిపినా, ఆమె రచనలలో తెలుగు దేశపు మట్టి వాసనలు పరిమళిస్తూనే ఉంటాయి. వ్యక్తుల ప్రవర్తనలను, వారి అంతరంగాలను మాలతీ చందూర్ విశ్లేషించిన తీరు ప్రశంసించదగినది. మధ్య తరగతి తెలుగు మహిళ లోకం పై, ఇతర పాఠకులపై ఆవిడ ప్రభావం గణనీయమైనది. మాలతీ చందూర్ స్త్రీల ఇతివృత్తాంతాన్ని నేపథ్యంగా తీసుకొని అనేక నవలలు వ్రాసినప్పటికీ, నేటి కొద్ది మంది స్త్రీవాద రచయిత్రుల లాగా ఈమె పురుష ద్వేషి మాత్రం కాదు. మాలతీ చందూర్ నవలలు మధ్య తరగతి ప్రజా జీవితానికి ప్రతిబింబాలు. మధ్య తరగతి కుటుంబాలలోని మానవ సంబం ధాలు, ఒడుదుడుకులు ఆమె రచనల్లో ప్రధాన పాత్ర వహిస్తాయి. ఈమె స్త్రీ పాత్రలను వట్టి బేలలుగా చిత్రించరు. ఆమె ఇతివృత్తం లోని స్త్రీల పాత్రలు ఆత్మ గౌరవంతో సమస్యలను ఎదుర్కొంటాయి.

భారత స్వతంత్ర సంగ్రామానికి పూర్వము, స్వాతంత్ర్యానంతరము దేశంలో ఉన్న సామాజిక, రాజకీయ పరిస్థితులని ఇతివృత్తంగా తీసుకొని మాలతీ చందూర్ వ్రాసిన నవల '**హృదయనేత్రి**'. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య గారి చీరాల – పేరాల ఉద్యమానికి పూర్వరంగంతో మొదలు పెట్టి, స్వాతంత్ర్య పోరాటం, కాంగ్రెస్ – జనతా ప్రభుత్వాల పనితీరు, ఇందిరా గాంధీ పాలన, ఎమర్జెన్సీ, అనంతర పరిస్థితులను పరామర్శిస్తూ, ఇందిరా గాంధీ హత్యతో ఈ నవల ముగిస్తుంది. ఈ నవల చదువుతున్నంత సేపూ పాలగుమ్మి పద్మరాజు 'రామరాజ్యానికి రహదారి', అడివి బాపిరాజు '**నారాయణరావు**', కొడవటిగంటి కుటుంబరావు '**చదువు**' నవలలు గుర్తొస్తూనే ఉంటాయి. ఈ నవల 1990వ దశకం తొలి రోజుల్లో కలకత్తాలోని భారతీయ భాషా పరిషత్ వారి ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డ్ వరించింది. ఈ నవల కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డును సైతం కైవసం చేసుకోవడం విశేషం. ఈ నవలను శ్రీమతి శాంతాదత్ '**ఇదియ విళిగళ్**' అన్న పేరుతో తమిళంలో అనువదించారు.

1950 ప్రాంతంలో ఆనందవాణి వారపత్రికలో ప్రచురితమైన '**రవ్వల దుద్దులు**' ఆమె వ్రాసిన మొదటి కథ. 1953 ఆగష్టులో ప్రచురితమైన '**పాప**' కథానిక, ఇంకా '**లవ్ కార్నర్**', '**నీరజ**' తదితర రచనలన్నీ ప్రముఖ సాహిత్య మాసపత్రిక భారతిలో వచ్చాయి.

దాదాపు 150కి పైగా కథలు ఆమె రాశారు. దాదాపు 66 ఏళ్ళుగా మద్రాసు నగరంలో ఉన్న ఆమె సహజంగానే తన కథలలో ఎక్కువగా చెన్నపట్నణాన్ని నేపథ్యంగా తీసుకున్నారు. సాహిత్య రంగంలోనే కాదు పాకశాస్త్రంలోనూ మాలతీ చందూర్ మంచి నిపుణురాలు. ఈమె వ్రాసిన '**వంటలు - పిండి వంటలు**' పుస్తకం అప్పట్లో ఆడ పిల్లలకి సారెలో ఒక ముఖ్య వస్తువుగా ఉండేదంటే అతిశయోక్తి కాదు. 1974 లో మొదట ముద్రణకు నోచుకున్న ఈ పుస్తకం ఇప్పటికి 30 ముద్రణలు పూర్తి చేసుకుంది. ఇందులో వంటకం చేసే పద్ధతే కాదు, ఆ వంటకంలో వాడే ప్రతి పదార్థం గురించి, దాని ఆరోగ్య ఉపయోగాలను గురించి వివరంగా ఆమె తెలియజేసారు. ఈమె ప్రచురించిన వంటల పుస్తకాలు కొత్తగా పెళ్ళయిన అమ్మా యిలకు ఉపయోగకరంగా ఉండేవి.

తెలుగు కాలమిస్టుల చరిత్రలో మాలతీ చందూర్ కి అరుదైన ఘనత వుంది. 1950 సంవత్సరంలో '**ఆంధ్రప్రభ**' వార పత్రిక వారు '**ప్రమదావనం**' పేరిట స్త్రీల కోసం ప్రత్యేకంగా మాలతీ చందూర్ తో కాలమ్ ప్రారంభించారు. ఈ కాలమ్ తెలుగు మహిళ పాఠకలోకం పై చూపిన ప్రభావం అంతా ఇంతా కాదు. వంటలు, కుట్లు, అల్లిక లు వంటి సామాన్య విషయాల మొదలు సామాజిక – రాజకీయ – కుటుంబ వ్యవహారల దాకా మహిళలకు సూచనలు, సలహాలను ఇస్తూ ఈ శీర్షిక కొన్ని తరాల వారికి ప్రీతి పాత్రమైంది. ఈ 'ప్రమదా వనం'లో ఈమె అంతర్జాతీయ వార్తల దగ్గర నుండి అంతరిక్షం దాకా దేని గురించి అడిగినా చాలా లోతుగా విశ్లేషించి మరీ చెప్పేవారు. ఇది ప్రత్యేకంగా మహిళల కోసమే మొదలుపెట్టిన శీర్షిక అయినా పురుషులు కూడా పోటీ పడి ప్రశ్నలు అడిగేవారు. 2004లో ఆంధ్ర ప్రభ వార పత్రిక మూతపడే వరకు జవాబులు శీర్షికను నిర్వహించారు.

'స్వాతి' మాస పత్రిక ప్రారంభ రోజుల నుండి ఇప్పటి దాకా మూడు దశాబ్దాల పైచిలుకుగా '**పాత కెరటాలు**' పేరిట పాపులర్ శీర్షికను ఆమె నిర్వహించారు. అందులో ప్రతి నెల ప్రపంచ ప్రసిద్ధ ఆంగ్ల నవలలను పరిచయం చేశారు. ప్రపంచ సాహిత్యాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేసిన అతి కొద్దిమంది రచయిత్రు లలో మాలతీ ఒకరు. దాదాపు ఐదు దశాబ్దాల పాటు ఈ శీర్షికను చందూర్ నిర్వహించారు. తెలుగు పత్రికల్లో ఇంతకాలం ఓ శీర్షికను నిర్వహించిన ఘనత ఆమెకే దక్కుతుంది. ఆంగ్ల భాషా సాహిత్యం తో పాటు ఇతర ప్రపంచ భాషల్లోని అమూల్యమైన నవలల్ని సుమారుగా 400 కి పైగా తెలుగు పాఠక లోకానికి ఆమె పరిచయం చేశారు. ఈ పరిచయంతో ఎంతో మంది సాహితీ ప్రియులు ఇతర భాషా సాహిత్యాన్ని ప్రేమించడం, చదవడం అలవాటు చేసుకున్నారు. ఈ నవలా పరిచయాల కోసం ఎప్పటి కప్పుడు కొత్త పుస్తకాలు తెప్పించుకొని, వాటిని క్షుణ్ణంగా చదివి, ఆ పుస్తక సారాన్ని కొద్ది పేజీలలో సాకల్యంగా పరిచయం చేయ డానికి ఆమె ఎంత శ్రమ పడి ఉంటారో మనం ఊహించ వచ్చు. '**విదరింగ్ హైట్స్**', '**మేడం బొవరీ**', '**టు కిల్ ఎ మాకింగ్ బర్డ్**', '**గాన్ విత్ ద విండ్**' వంటి మహత్తర ఆంగ్ల నవలల సారాన్ని తెలుగు పాఠకులకు అందిన ప్రతిభాశీలి మన మాలతీ చందూర్.

'స్వాతి' వారపత్రికలో సుదీర్ఘ కాలం పాటు కొనసాగిన '**నన్ను అడగండి**' కాలమ్ ద్వారా కొత్త తరం పాఠకులకు ఆమె బాగా దగ్గరయ్యారు. ఈ కాలమ్ ను చనిపోయే వరకు కొనసాగించారు. మాలతీ చందూర్ జవాబుల్లో కొంటెతనం ఉండదు. అవతలి వారిపై సానుభూతి ఉంటుంది. అందుకే పాఠకులు ఆమెను ఏ విషయం అడగటానికి సంకోచించే వారు కాదు. ఒక దశలో వారానికి 500 వందల ఉత్తరాలు వచ్చేవని 1985 తానా సావనీర్ కు ఆమె వ్రాసిన వ్యాసం లో పేర్కొన్నారు. దాదాపు 60 సంవత్సరాలు కాలమిస్ట్ గా కొనసాగిన తెలుగు మహిళలు ఈమె తప్ప ఇంకొకరు లేదు అనుట అతిశయోక్తి కాదేమో. ఈ నవలా పరిచయాలు 2002 ప్రాంతంలో '**పాత కెరటాలు**' శీర్షికతో పుస్తక రూపంలో వచ్చాయి. ఆ తరువాత 2008 – 2010 నాటికి '**నవలా మంజరి**' శీర్షికన ఆరు భాగాలుగా కొత్త పేరుతో తిరిగి ప్రచురితమయ్యాయి.

కేవలం సంక్షిప్తంగా నవలలను పరిచయం చేయడమే కాకుం డా ఎన్నో నవలల్ని పూర్తి స్థాయిలో అనువదించారు. తెలుగుతో పాటు ఆంగ్లం, తమిళ భాషలలో చక్కని ప్రావీణ్యం గల మాలతీ చందూర్ కొన్ని ప్రసిద్ధ తమిళ రచనలను సాహిత్య అకాడెమీ తదితరుల కోసం తెలుగులోకి అనువదించారు. ఈమె అనువా దాలు జాన్ ఆస్టిన్ నుండి సమకాలీన అరుంధతీ రాయ్ల రచనల వరకూ ఉన్నాయి. తమిళ రచయిత డి. జయకాంతన్ నవలను '**కొన్ని సమయాల్లో కొంత మంది మనుష్యులు**', ఎన్. పార్థసారధి నవలను '**సమాజం కోరల్లో**', శివశంకర్ నవలను '**ఓ మనిషి కథ**' పేరిట తెలు గు పాఠక లోకానికి అందించారు. అలాగే మాలతీ

చందూర్ రచనలు అనేకం తమిళ, కన్నడ, హిందీ, గుజరాతీ భాషల్లోకి అనువాద మయ్యాయి.

ఆమె రచనలపై పలు విశ్వ విద్యాలయాలలో పరిశోధ నలు జరగడం విశేషం. చిన్నతనంలోనే పత్రికలకు రచనలు వ్రాయడం మొదలుపెట్టిన మాలతీ చందూర్ 83 ఏళ్ళు వచ్చినా, ఆరోగ్యం బాగా లేకపోయినా, చివరి రోజుల వరకూ చదవడమూ, వ్రాయడమూ కొనసాగించారు తనకు తెలిసిన, తాను చదివిన విషయాలను పాఠకులతో పంచు కుంటూనే ఉన్నారు. ఆమెతో సమా నంగా సాహితీ వ్యాసాంగం మొదలు పెట్టిన వారందరూ ఎన్నడో కలాన్ని విడిచిపెట్టారు. కానీ చందూర్ మాత్రం తుది శ్వాస విడిచే వరకూ సాహితీ వ్యాసాంగాన్ని కొనసాగించారు. ఆమె మరణంలో తెలుగు సాంస్కృతిక చిహ్నం మాయమయ్యింది. రచయితలు పుడుతుంటారు, అస్తమిస్తుం టారు. సమాజానికి మేలు చేసే రచన లు చేసి చదువరుల్ని ఉత్తేజింప చేసి, ఆలోచింపజేసే వారు కూడా ఎందరో ఉంటారు.

***హారంలోని మణి పూసలా అత్యున్నతమైన స్థానాన్ని, ప్రత్యేకతని సంతరించుకున్న మాలతీ చందూర్ లాంటి వ్యక్తి మళ్ళీ ఇంకొకరు రారు. ఆమె ప్రత్యేకత ఆమెకే సొంతం.***విశ్వ

విజ్ఞాన విదుషిమణి మాలతీ చందూర్ కి యావత్ తెలుగు పాఠక లోకం నివాళులు అర్పిస్తుంది.

## మహాభారత వీరుడు

కాశీనాధుని సాంబశివరావు, డోవర్, న్యూజెర్సీ.

**సీ. గంగ యెవ్వనిఁ దన గర్భంబునం దతి**
**శ్లాఘా సమేతయై సంభరించె;**
**భార్గవుం డెవ్వనిఁ బరమశిష్యుడు గాఁగఁ**
**బడసి గురుత్వ మెక్కుడుగ నెగడె;**
**నారాముఁ డెవ్వనితో రాసి యిరువది**
**మూడు దినములకు వాడి దఱిగె**
**గాశీశు కన్యలు గారణంబుగఁ బోరి**
**యెవ్వని కోడి రనేక నృపులు**
**తే. వేదములు నాలుగును ధనుర్వేదమును మ**
**హాస్త్రములుఁ జెంది యెవ్వని యందు వెలిఁగె**
**నట్టి భీష్ముండు నన్నిప్పుడాత్మఁ దలచు**
**చునికిఁ దద్గతమయ్యె నా మనము నధిప!**

(మహాభారతం – శాంతిపర్వం –ద్వితీయాశ్వాసం -12)

"*గంగా దేవి ఎవరిని కనడం ద్వారా పొగడ్తల నందుకుందో, పరశురాముడు ఎవరి శిష్యరికం వల్ల ఉత్తమగురు స్థానాన్ని పొందాడో, ఆ పరశురాముడే యుద్ధంలో ఎవరి వల్ల శక్తిని కోల్పో యాడో, కాశీరాజ కన్యల స్వయంవర సమయంలో దేశంలోని రాజులందరూ ఎవనిచే జయింపబడ్డారో, నాలుగు వేదాలు, ధనుర్వి ద్య ఎవరియందు ప్రకాశించుతాయో – అలాంటి భీష్ముడు నన్ను తలుచుకోవడం వల్ల నామనస్సు అతని దగ్గరకు చేరింది.*" అన్నది భావం. ఈ పద్యం తిక్కనగారి భారతంలో శాంతిపర్వంలో ఉంది. భారతయుద్ధంలో విజేతయై కౌరవరాజ్యాధిపతియైన యుధి ష్టురుడు, కృష్ణుని సందర్శించదానికి వెళ్ళిన సందర్భంలో, భక్త పరాధీనుడైన శ్రీ కృష్ణుడు తాను ఎందుకు పరధ్యానంలో ఉన్నాడో వివరిస్తూ, భీష్ముడి గురించి చెప్పినది. మహాభారతంలో అన్ని పాత్రల కంటే విశిష్టమైన వ్యక్తిత్వం గల పాత్ర భీష్ముడిది. భీష్ముడు సాటి లేని మహావీరుడు, త్యాగ శీలి, ధర్మాచరణ పరయాణుడు, భక్తిజ్ఞానాలను పరిపూర్ణ స్థాయి లోకి తీసుకువెళ్ళిన మహాయోగి. భీష్ముడి గురించి నాలాంటి సామాన్యుడు రాయడం అనేది సాహసమయిన పని అయినా, మహా పురుషుల జీవితాన్ని స్మరించడం మంచిదనే అభిప్రాయం తో ఈ బృహత్కార్యాన్ని తలకెత్తుకున్నాను.

చిన్నతనంలో ఇటు మానవలోకంలో, అటు దేవ, రాక్షస లోకాలకు గురువులైన వశిష్టుడు,పరశురాముడు,బృహస్పతి, శుక్రాచార్యుల వద్ద అన్ని విద్యలు నేర్చుకుని – ఆనాటి భారత దేశం లో సాటిలేని వాడిగా పేరుపొందాడు. కురుక్షేత్ర యుద్ధంలో పదిరోజులు కౌరవసేనలని సమర్థుడై నడిపిన దక్షుడు. శివుడిని మెప్పించి పాశుపతాన్ని పొందిన సవ్యసాచి, అర్జు నుడు, ఉత్తరగోగ్రహణ సందర్భంలో ఉత్తరుడికి "**మహోగ్ర శిఖరఘనతాళతరువగు సిడము వాడు**" అని భీష్ముడిని '**ఈయన**

**మా తాత'** అని పరిచయం చేసి, "మమ్మల్ని కౌరవులను సమ దృష్టితో చూస్తాడు. కానీ హస్తినాపురంలో ఉండటం వల్ల వాళ్ళని రక్షిస్తాడు" అంటాడు. **"శంతనునందను నరదము చెంత బోవలదలుక పుట్టి యతడు కాంతునకు సైన్యమునకు జెంత చేరంగనీక సిలుగుల బెట్టున్"** మన రధం ఆయన దగ్గరకు వెళ్ళ కుండా ప్రక్కనుంచి తోలుకు వెళ్ళమని చెబుతాడు భీష్ముడితో యుద్ధం చెయ్యడం ఎంత కష్టమో తెలిసిన మరో మహాభారత వీరుడు – అర్జునుడు.

"**యుద్ధము త్రోవబోవక**"; "**ఆయుధమును ధరింప అనికి; "ఆలము సేయనని యదార్థము బల్కితి జుమ్మీ**" అని శ్రీ కృష్ణుడు, "**నీవు ఊరక చూచుచునుండుము**" అని నరుడు చేసుకున్న ఒడంబడిక (తిరుపతి వేంకటకవుల పాండవోద్యోగవిజయాలు- నాటకం). మరి యుద్ధం చెయ్యను అన్న నారాయణుడినే ముప్పుతిప్పలు పెట్టి మూడో రోజున "**గంగానందను గూల్చి, ద్రోణుపని సక్కం జేసి, కౌరవ్య వీరాంగమ్ముల్ నుఱుమాడి తత్ప్రబలసైన్యం బెల్ల మాయించి, యిత్తుం గౌంతేయుల కిమ్మహీవలయమున్**" అంటూ చక్రాన్ని ధరించి, తొమ్మిదవ రోజు న "**మెఱుగు వెలుగును, గర్జయు మెఱయ వచ్చు కారుమొగిలు**" ఆకారంతో క్రూరత మునికోల చేత బుచ్చుకుని, ఆ కృష్ణుణ్ణి రధం మీద నుండి దూకించిన అరివీరభయంకరుడు.

అంతేకాదు. మొదటిరోజు యుద్ధం అయ్యాక, ఆ రాత్రి ధర్మ రాజు కృష్ణుడితో ..." **అలవి ఎఱుంగ నేరక మహాత్ముని** (భీష్ముని) **లోకముతోడి పాటిగా తలచితి, బెలసైతి ......నేనడవులకున్ మరలం బోయెదన్, అచటం దిరిగెద కూరాకు కోసి తినయెద**" అని నీరుగారి పోతూ అంటాడు. మళ్ళీ తొమ్మిదవ రోజు రాత్రి కూడా

**క. కారుచిచ్చుఁ గవిసి మృగతతి**
**నేర్చు కరణి నేడు భీష్ముడేచిన కడిమిం**
**బేర్చి మన సేనఁ బొదివె శ**
**రార్చుల నవ్వీరుఁ గన్నులారం గంటే**

**(** భీష్మపర్వం – తృతీయాశ్వాసం - 278)

"భీష్ముడి విజృంభణతో కారుచిచ్చు పాలబడ్డ జంతు సంతతి లాగ మన సైన్యం అంతా అతని బాణాగ్నిలో దగ్ధం అవుతున్నారు. ఆ వీరుడిని కన్నులారా చూస్తున్నావా? మేమంతా నాశనం అయ్యేక రాజ్యం ఎందుకయ్యా? ఈ భీష్ముడి తో పోరు మా వల్ల కాదు. నేను ఈ యుద్ధం మానేసి అరణ్యాలకు పోయి తపస్సు చేసుకుంటాను." అని ధర్మరాజు శ్రీకృష్ణునితో అంటాడు. అలాంటిది భీష్ముడి సమరప్రతాపం.

భారతయుద్ధానికి పాండవ కౌరవ సైన్యాలు కురుక్షేత్రంలో ఎదిరెదురుగా సన్నద్ధమయ్యాయి. అప్పుడు ధర్మనందనుడు తన రధాన్ని దిగి పాదచారి యై కురుసైన్యం వైపు నడవడం చూసి ఇది ఏమిటా? అని రెండు పక్షాల వారు ఆశ్చర్యంలో మునిగి పోతారు. యుధిష్ఠిరుడు భీష్ముని రధం దగ్గరకు పోయి తాతగారికి సవినయంగా నమస్కారం చేస్తాడు. భీష్ముడు భావి భారత సామ్రా ట్ యొక్క వినయతకి , సమయస్ఫూర్తికి చాలా సంతోషించి, ఆశీర్వదించి, ఏం కావాలో కోరుకో అంటాడు. అప్పుడు ధర్మరాజు "తాతా! నిన్ను యుద్ధంలో ఎవ్వరూ గెలవలేరు కదా. మరి మమ్మల్ని విజేతలుగా అనుగ్రహించు" అని అడుగుతాడు. భీష్ముడు నీ అభీష్టం నెరవేరుతుంది. నువ్వు ఇప్పుడు నాదగ్గరకి వచ్చి ఆశీర్వచనం తీసుకోనట్లయితే నీకు శాపం ఇచ్చేవాడిని అంటాడు. భారత యుద్ధంలో పాండవ విజయానికి గీతా ప్రబోధన ఎంత కీలకమయిందో ఈ భీష్మ ఆశీర్వచనం అంత ముఖ్యమయినది.

భీష్ముడు పూర్వాశ్రమం లో దేవవ్రతుడు అని పిలవబడేవాడు. శంతనుడు గంగాదేవుల పుత్రుడు. శాపగ్రస్తుడై మనుష్య జన్మనెత్తిన అష్టమవసువు. ఈ త్యాగశీలి, మహాత్ముడు, తన స్వార్థాన్ని త్యజించి తండ్రి అభీష్టాన్ని నెరవేర్చడానికి హస్తినా పుర సింహాసనాన్ని క్షణంలో త్యాగం చేశాడు. "మరి నీ సంతానం వంతుకు వస్తేనో " అని అన్న మత్సరాజు మాటకు జవాబుగా 'ఆజన్మాంతం బ్రహ్మచారిగా ఉంటా'నన్న భీకరశపధం చేసి 'భీష్మ' డుగా పేరు తెచ్చుకున్నాడు. తండ్రినే అబ్బురపరచి అతడి వద్ద నుండి "స్వచ్ఛందమరణం" అనే వరం పొందాడు. ఎవరికోసం అయితే భీష్మ ప్రతిజ్ఞ చేశాడో ఆ మత్స్యరాజు కూతురు, సత్యవతే కొడుకుల నిద్దరిని కోల్పోయినప్పుడు, "నీ తమ్ముడి భార్యలని స్వీకరించి, హస్తినాపురాన్ని పరిపాలించు" అని కోరుతుంది. కాని ఆజన్మాంతం బ్రహచర్య వ్రతాన్ని పాటించి హస్తినాపుర సింహాసన రక్షకుడిగా మాత్రమే ఉండిపోయాడు. ధృతరాష్ట్రుడు అతని సంత తి చేస్తున్న అత్యాచారాలకి, ద్రౌపదీ వస్త్రాపహరణం సమయంలో తీవ్రమైన మనస్తాపానికి గురి అయ్యాడే కాని తను శక్తివంతుడయి

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

**VENKAIAH DAMA MS PE. CLU. ChFC**

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES


కూడా,తన ధర్మపరాయణతను విడవలేదు. ఇంత నిగ్రహమయిన ఆత్మశక్తి కలవాడు భీష్ముడు ఒక్కడే. భారత యుద్ధం అనంతరం ధర్మరాజుకి రాజధర్మం, నేర్పడానికి అర్హత భీష్ముడికే అని గీతా ప్రవచన కర్తయైన కృష్ణ భగవానునికి ఆదేశం.

విష్ణుతత్త్వాన్ని కొంచెం తెలిసిన వాళ్ళుగా పన్నెండు మందిని మాత్రమే భాగవతం చెప్పింది. వారు శివుడు, బ్రహ్మ, కుమార స్వామి (దేవుళ్ళకోవలో) నారదుడు, కపిల మహర్షి (సాంఖ్య), వ్యాసుడు, శుకుడు(ఋషుల కోవలో) మనువు, జనకుడు, భీష్ముడు (పాలకవర్గం కోవలో) ప్రహ్లాదుడు, బలిచక్రవర్తి (రాక్షసుల కోవలో) వారు అంటే భీష్ముడు మానవ జన్మలోనే మానవాతీతమైన వ్యక్తుల కోవలో చెందాడు. పాండవులు రాజ సూయ యాగం చేస్తున్నప్పుడు ధర్మరాజు అగ్రపూజకు అర్హుడు ఎవ్వరని ప్రశ్నిస్తే, "శ్రీకృష్ణుడు ఒక్కడే" అని నిస్సందేహం గా చెప్పిన జ్ఞాని భీష్ముడు. తమకు ఎప్పుడూ సహాయం చేస్తూ భవిష్యత్తుని తీర్చి దిద్దుతున్న కృష్ణున్ని భక్తిభావంతో పాండవులు కొల్చారే గాని వారు భీష్మునికి ఉన్న భక్తి , జ్ఞాన పరిపూర్ణత లేనివారు గానే కనిపిస్తారు. తొమ్మిదవ రోజు యుద్ధంలో కృష్ణుడు రథం నుంచి దూకి భీష్ముని చంపుతానని కోపంతో వస్తున్న సందర్భంలో పోతన గారు భాగవతంలో ఇలా వ్రాశారు.

**సీ. కుప్పించి ఎగసినఁ గుండలంబుల కాంతి గగన భాగం బెల్లఁ గప్పికొనఁగ**

**నుఱికిన నోర్వక యుదరంబులో నున్న జగముల వ్రేఁగున జగతి గదలఁ**

**జక్రంబుఁ జేపట్టి చనుదెంచు రయమునఁ బైనున్న పచ్చనిపటము జాఱ**

**నమ్మితి నాలావు నగుఁబాటు సేయక మన్నింపుమని క్రీడి మఱలఁ దిగువఁ**

**తే. గరికి లంఘించు సింహంబు కరణి మెఱసి**
**నేఁడు భీష్మునిఁ జంపుదు నిన్నుఁ గాతు**

**విడువుమర్జున! యనుచు మద్విశిఖ వృష్టిఁ**
**దెరలి చనుదెంచు దేవుండు దిక్కు నాకు.**

రథం నుంచి దూకి వస్తున్న కృష్ణ భగవానుని చూసిన భీష్ముడు "**మద్విశిఖ వృష్టి తెరలి చనుదెంచు దేవుండు దిక్కు నాకు**" అని భక్తిభావం తో అంటాడు. "ఇంత భయంకర యుద్ధం లో అవతార పురుషుడయిన కృష్ణుడు మానవుడిలా తన దైవత్త్వాన్ని విస్మరించాడా! అనేటట్లు కోపంతో ఆవేశంతో భీష్ముడి మీదకి రావడం, మానవుడైన భీష్ముడు కృష్ణ పరమాత్మకే అతని దైవత్వాన్ని గుర్తు

చేస్తున్నట్లు చూపాడు పోతన. భగవంతుడు ఎప్పుడు భక్తుడి దార్శనిక శక్తి లోనే ఉంటాడు. – దానికి అతీతుడు కాడు సుమా అని తెలిపిన భక్తి జ్ఞానాలతో పరిపూ ర్ణుడయిన యోగి భీష్ముడు. భీష్ముడు అధర్మం వైపు యుద్ధం చేసాడు. పాండవ పక్షపాతి. తనని ఓడించే ఉపాయం పాండవు లకి చెప్పాడు. అంబ విషయంలో అన్యాయం చేసాడు. ద్రౌపది వస్త్రాపహరణ సమయంలో చూస్తూ ఊరుకున్నాడు. – అన్నవి భీష్ముడి పాత్రని గురించి ఉన్న కొన్ని అపోహాలు. భారతం అంతా పూర్తిగా చదివి అర్థం చేసుకుంటే ఈ విషయాలన్నిటికీ సమాధానాలు దొరుకుతాయి. భారతచరిత్ర లో భీష్ముడు అప్పటికీ,ఇప్పటికీ, ఎప్పటికీ సాటిలేని మహావీరుడు, త్యాగ శాలి. ధర్మాచరణ పరాయణుడు. భక్తి,జ్ఞానాలతో మూర్తీభవించిన మహాయోగి . అందుకనే –

**తే. ధరణి యెందాఁక నుండు సుస్థిరత నీదు**
**కీర్తి యందాఁక నక్షయస్ఫూర్తిఁ దాల్చి**
**నడవఁ గలయది నీవు సెప్పెడి సువాక్య**
**ములును వేదతుల్యంబులై వెలయుచుండు.**

(మహాభారతం – శాంతిపర్వం – ద్వితీయాశ్వాసం.౧౪౮)

నీ శాశ్వతకీర్తి ప్రకాశమానమై భూమి ఉన్నంత కాలం నిలుస్తుంది. నీ మంచి మాటలు వేదవాక్యాలతో సమానమైనవై వెలిసి ఉంటాయి అని శ్రీకృష్ణుడు భీష్మునితో శాంతిపర్వంలో చెబుతాడు.

---

"రాత్రిపూట ఎంత లేటుగా వెళ్ళినా మా ఆవిడ ఏమీ అనదు. పైగా వెళ్ళగానే వేడి వేడి కాఫీ ఇస్తుంది. స్నానానికి వేడి నీళ్ళు తోడి పెడ్తుంది. బట్టలు విప్పి నాకు స్వెటర్ వేస్తుంది..." చెబుతున్నాడు చింతామణి. "అబ్బా... మీ ఆవిడకు నీ మీద చాలా ప్రేమన్న మాట" నోరు తెరుస్తూ అన్నాడు భూషణం. "మరి అంత చలిలో అంట్లు తోమడం కష్టం కదా" - అసలు విషయం చెప్పాడు చింతామణి.


Livingston Pediatrics
You are our top priority!

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



Dr. Ramalakshmi Yeramilli, MD
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

732-246-7171
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

# అందిన ద్రాక్షపళ్ళు పుల్లన !

**జొన్నలగడ్డ శ్యామల**

సాయం సమయంలో ... ఒక తెలుగు లోగిలిలో ... శంకర్రావు, అర్ధాంగి రుక్మిణి, వారి సంతానం శీను, శైలులు దూరదర్శన్ కార్యక్రమాలను తిలకిస్తుండగా ... తెరమీద అనౌన్సర్ ప్రత్యక్షమై ఇప్పుడు నో అండ్ నో జిల్లా కలెక్టర్ కుమారి "మేఘమాల" తో పరిచయం ... పరిచయం చేస్తున్నవారు ... నమస్కారమండీ మేఘమాల గారూ అని "నమస్కారంతో" మొదలయి మీరు కలెక్టర్ ఎలా అయ్యారు. అసలు కలెక్టర్ కావాలని ఎందుకనుకున్నారు, కలెక్టర్ కావటానికి మీరు చేసిన కృషి, కలెక్టర్ గా మీరు సాధించిన ఘనవిజయాలు, నేటి యువతకు మీరిచ్చే సందేశం వంటి ప్రశ్నలు, వాటికి మేఘమాల సమాధానాలు జోరుగా సాగిపోతున్నాయి. అవన్నీ వింటున్న రుక్మిణి లోని సత్యభామ ఒక్కసారిగా విజ్రుంభించింది. మీతో నాకు పెళ్ళే కాకపోయి వుంటే నేనూ కలెక్టర్ అయ్యేదాన్ని. ఆరోజుల్లో నా కెంత మంచిమార్కు లోచ్చేవనీ! మా బామ్మ తొందర పెట్టడం, మా నాన్న, మీ సంబంధం ఖాయం చేయడం జరక్కపోతే ఖచ్చితంగా కలెక్టర్నయ్యేదాన్ని. దీనికంతకూ మీరే కారణం. మీరే మానాన్న కంటికి కనబడకపోతే నాకీ పెళ్ళి గొడవ వుండేది కాదు. శంకర్రావు కు మాటకు మాట బదులివ్వాలని ఎంతగానో వున్నా రుక్మిణి తో మాట్లాడితే తనకు ఆయాసం తప్పదని బహుకాల అనుభవం చెప్పడం గుర్తొచ్చి గబగబా బాత్రూంలో దూరి కోపం తగ్గడానికి తల స్నానం చేసాడు.

మరో రోజు టీవీ ముందు శంకర్రావు కుటుంబం కులాసాగా కూచున్నారు. ఇంతలో టీవీలో ఇప్పుడు టెన్నిస్ క్రీడాకారిణి మిస్ సుషికిషాతో ఇంటర్వ్యూ అంది అనౌన్సర్. ప్రోగ్రాం మొదలైంది. ఇంటర్వ్యూ మధ్యలో మిస్ సుషికిషా ఆడిన టెన్నిస్ ఘట్టాలు....ఆమె అందుకున్న గౌరవాలు చూపిస్తున్నారు. చూస్తున్న రుక్మిణి లో సత్యభామ మళ్ళీ ఒళ్ళు విరుచుకుంది. "నా కాలేజ్ డేస్ లో ఎంత బాగా టెన్నిస్ ఆడేదాన్ని. మంచి కోచింగ్ వుంటే, ముఖ్యంగా మీతో పెళ్ళే కాకపోతే నేను నెంబర్ వన్ టెన్నిస్ ప్లేయర్ అయ్యేదాన్ని. మానాన్నకు మీరు నచ్చడం ఆదరా, బాదరా పెళ్ళి చేయడం హు ... ఎన్ని అనుకుంటే ఏంముందిలే ..."శంకర్రావులో రోషం తన్నుకొస్తోంది. తనేమన్నా రాక్షస వివాహం చేసుకున్నాడా? అప్పుడే వద్దంటే ఆమెకేమోగాని తన ప్రాణం ఎంత హాయిగా వుండేది. మనసులో బాధ మాటగా వచ్చే తరుణంలో "శంకర్రావు" అంటూ ఎవరో వచ్చి రక్షించారు. ఉదయాన్నే రుక్మిణి పేపర్ అందుకుంది. "శాస్త్రీయ సంగీత కళాకారిణి కనక లక్ష్మికి పద్మశ్రీ". వార్త చదివి రుక్మిణి తెగ ఉద్రేకపడింది. అసలు ఇది వరకు నాదెంత మంచి గొంతని. ఏ పేరంటానికి వెళ్ళినా నన్ను పాట పాడంది వదిలే వారు కాదు. అక్కడికీ క్లాసికల్ మ్యూజిక్ నేర్చుకోవాలని జగదాంబ గారి దగ్గర చేరాకూడా. గీతాలు అయ్యీ అవ్వగానే మీరు కనబడటం, మా నాన్న క్లాసికల్ మ్యూజిక్ కాదు, కళ్యాణమే ముఖ్యం అనడం, అయ్యో రాత.... శంకర్రావు కి తాగుతున్న కాఫీ విషంలా అనిపించింది. రుక్మిణి మాటలు వినబడకుండా వుండడానికి రేడియోకు ఫుల్ సౌండ్ ఇచ్చి పాడీ పంట ప్రోగ్రాం ను ఆనందంగా భరించసాగాడు.

ఆరోజు ఉగాది. టీవీలో స్పెషల్ ప్రోగ్రాములు. ఇప్పుడు కుమారి శ్రీలేఖ భరతనాట్యం ... ఇందిరా, మందిర భక్త, సుందరా హృదయారవిందా" అంటూ కుమారి శ్రీలేఖ పళ్ళెం మీద డ్యాన్స్ అవలీలగా చేస్తోంది. రుక్మిణికి మళ్ళీ అసంతృప్తి పూనకం వచ్చింది. చిన్నప్పుడు డ్యాన్స్ అంటే ఎంత పడి చచ్చేదాన్నో. మా నాన్నకు తెలీకుండా క్లాసులకు కూడా వెళ్ళా. అలాగే కంటిన్యూ అయివుంటే, ఈ రుక్మిణి కూడా గొప్ప డ్యాన్సర్ అయి వరల్డ్ టూర్ కెళ్ళి వచ్చేది. కళలంటే కలవరించి పోయే నా కలలన్నీ వట్టి కల్లలై ఇదిగో మీ వంటింటికి అంకితమైపోయా. మీరేగనక తటస్థపడక పోతే నా జాతకమే వేరుగా వుండేది. రుక్మిణి ఆవేశంగా అంటుంటే బోళా శంకర్రావు క్కూడా బోలెడు కోపం వచ్చేసింది. " ఆ ... ఆ... అరపై నాలుక్కళలూ ఔపోసన పట్టేదానివి. నోరు తెరిస్తే గరగర. నువ్వు గాయనివవుతావు. నడుం చూస్తే నలబై. గొప్ప డ్యాన్సర్ వవుతావు. నాలుగడుగులేస్తే ఆయాసం, టెన్నిస్ ఆడతావు. తెలివి వుంటే ఆనాడే వద్దని చెప్పాక పోయావు నాకేం! "కో" అంటే కోటి సంబధాలు దొరికేవి" అన్నాడు.

"ఆ! కో అనకపోయారు. మా నాన్నకు ముందాలోచన లేక గానీ లేకపోతే మీరు తప్ప లోకంలో మగాళ్ళే లేక పోయారా. బోడి మీ సంబంధమే కావాలా" నోటికొచ్చిందనేసింది. ఆ బొచ్చు మీ సంబంధానికి మరి మా బోడి సంబంధమే కావాల్సొచ్చింది. శంకరావు కూడా దిగాజారిపోయాడు. ఇంతలో హటాత్తుగా శీను అందుకున్నాడు. "అసలు మీ ఇద్దరికీ పెళ్లికాకపోతే ఎంత బాగుండేదో. అప్పుడు నేను ఇంకో మంచి మమ్మీ డాడీకి పుట్టే వాడ్నీ" అంతే శంకర్రావు, రుక్మిణిల నోటికి పెరాలసిస్ వచ్చి నట్లయింది .

---

## ఎవరి మనసు ఎవరికి

మనోహర బోగా

కొమ్మల రాగము కోయిలకెరుక
గుండెల చప్పుడు గువ్వలకెరుక
ఆలి హృదయం మగనికెరుక

ప్రేయసి మనసు ప్రియునికెరుక
మనసు ఎంత లోతైనా
అది చిక్కేదీ ఒక్కరికే ....!

ఎవరి మనసు ఎవరికి తెలియాలో.....
వారి కి తప్ప వేరెవరికి తెలుసు !!

## పూయని పూదోట

డా ఉమ ఇయ్యుణ్ణి

తొలి ప్రొద్దు వేళలో తోటంత తిరిగేను
పూదోటలో నీకు ఒక్క పూవైన లేదేమి?
నీ పాదపూజ చేయంగ వెడలితినయ్య
ఒక్క మొగ్గైనా నేడు విచ్చనే లేదేమి?

పురుషోత్తమ ! నీ సృష్టి నీవె మరచితివేమి
పూలేవి లేకున్న పూజెటుల చేసేను?
తోట పూవుల జోలి నీకేల నందువా
నా మనసె పూవుగా అర్పించమందువా?

బ్రహ్మ పిపీలికాదులు తెలియగా లేని
నీ సృష్టి మర్మాలు నాకెటుల తెలియు?
పాంధుడా , నీ హృదయ మర్పింప వోయి
అని తేట తెలుగులో నీవు తెలుపలేవయ్య?


# Simhadri M Gupta MD

## Board Certified in Neurology since 1998

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778    Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

# న్యూ గిరీశం లెక్చర్ [ Aping లేదా పులింజూసి నక్క]

డా. చింతపల్లి గిరిజా శంకర్

రావోయ్ మై డియర్ బ్రదర్ ఇన్ లా వెంకటేశం! బొత్తిగా కన బట్టంలేదు. కాపర్స్ అడుగుతానని భయపడి మొహం చాటేస్తున్నా వా? భయపడకులే. ఆ మధ్య సినిమావాళ్ళెవరో, మన పౌరాణికా లగురించి రెండు స్పీచిలిమ్మన్నారులే. స్పీచికి వంద చొప్పున మాట్లాడుకున్నాము. తీరా మొదటి లెక్చర్ పూర్తయ్యేటప్పటికి, వాళ్ళు రెండోది ఇవ్వద్దని బతిమాలి మూడొందలిచ్చి వదిలిచ్చుకున్నారు. దగుల్బాజీ వెధవలు. సరే మనకొచ్చిందేదక్కుడూ. ఆ మిగిలిన స్పీచి ఈసారి హాలీవుడ్లో ఇస్తాను. దేనిమీద మాట్లాడానంటావా? అదే పులింజూసి నక్క.. ఇంగ్లీషులో aping అంటారోయ్. అదే మనం జూకి వెళ్ళి కోతిని చూసి మన ముక్కుగోక్కుంటే, అది తన ముక్కు గోక్కుంటుంది. మనం పళ్ళికిలిస్తే అది పళ్ళికిలిస్తుంది. అదే aping అంటే. అంటే దాన్ని మనం వెక్కిరిస్తున్నామో లేక అదే మనల్ని వెక్కిరిస్తుందో తెలియదు. దానికే మన తెలుగులో ఒక నానుడి అఘోరించింది.. పులింజూసి నక్క వాత.. పులిని చూడు. దానసార్థుంగూల, క్రూరజంతువేగాని ఎంత హుందాగా, అందంగా, దర్జాగా ఉంటుందోయ్. దాని చారలూ, రంగులూ ... రెండు కళ్ళు చాలవనుకో. అందుకేనోయ్ వాడెవడూ ఇంగ్లీషు దొర దాని మీద కవిత్వం అఘోరించాడు.. Tiger tiger burning bright, in the forests of the night అని. అది యేసుక్రీస్తు కథకి allegory టోయ్. అదే మన తెలుగులో శ్లేష అనీ అభ్యంతరంగా చెప్పడమనీ అంటార్లే. అందుకేనోయ్ ఎవడైనా హీరోని వర్ణించాలంటే మన ప్రబంధ కవులు, "నరశార్దూలమా" అంటారు. కాని కృష్ణుడు అర్జునుణ్ణి "భరతర్షభ" అంటాడోయ్ భగవద్గీతలో. ఎద్దులో అందం ఏముంది చెప్పు? చచ్చేట్టు బరువు మోస్తుందనుకో. అదే మన సంస్కృతభాషలో ఉన్న చావు. భరతర్షభ అని ఎద్దుని భరతుడిపక్క పెడితే పొగడ్తట. మరి అదే మార్చి ముందు పెట్టి ఎద్దులాంటి మనిషి అంటే తిట్టవుతుంది. కనక... ఏమిటీ digress అవుతున్నానంటావా? ఇదేనోయ్ నా లాంటి మేధావులతో వచ్చిన ప్రాబ్లెం. ఎన్నో విషయాలుంటాయి బ్రెయిన్లో. అన్నీ ఒకేసారి దూసుకు బయటకి వస్తాయి. దీన్నే multitasking అంటార్లే. గంగిరెద్దులా, మీ నాన్నలా అవే పనసలు మళ్ళీ మళ్ళీ వల్లించేవాళ్ళకర్థం కాదులే.

ఆఁ. ఇంతకీ పులిని గురించి కదూ మాట్లాడుకుంటున్నాం. అదే అరణ్యంలో ఉన్న ugly గుంటనక్క, ఆ పులి గాంభీర్యం, అందం చూసి అసూయపడి, తనుగూడా అలాఉండాలని, అట్లకాడ కాల్చి ఒళ్ళంతా వాతలు పెట్టుకుందిట. అట్లకాడంటే అట్లకాడ

**RDS Service Center**

**1189 Englishtown Rd, Old Bridge, NJ 08857.**

Complete car care or repair, Foreign and domestic cars.

www.Andhragarage.com, PH: (732) 723-0095



**Summer car care $49.95***

Lube oil; filter change, top off fluids
Inspect hoses and belts.
Inspect battery
Tire rotation, check tread depth,
Tire pressure, Check brakes.



**Oil Change with Filter**
Includes up to 5 quarts of oil.
Free 14 point safety check.
**ONLY $19.95**

**Brake Special**

2 Wheel front or rear brakes
Only $129.95*

*Most 2 wheel drive cars, 4 Wheel and hub type rotors, Ceramic pads, Resurface rotors extra.

కాదులేవోయ్. అదొక తెలుగు జాతీయం. అంటే అర్థమా? ఏముందీ. ఇంకెవర్నో చూసి, మనకవసరమున్నా లేకపోయినా, వాణ్ణి అనుకరించడమన్నమాట. నీకు తెలీదుగానీ, మన దేశాన్ని తెల్లదొరలు పరిపాలించేరోజుల్లో, వాళ్ళదేశం లో చలికి సూటూ బూటూ వేసుకున్నా, మనదేశంలో మాత్రం నిక్కర్లతో తిరిగే వాళ్ళు. కాని మన నల్లదొరలు, వాళ్ళకి కాకా పట్టడం కోసం సూట్లు వేసుకుని ఉక్కపెట్టి చస్తుండేవాళ్ళు. పాంటు తొడుక్కోడం రానివాళ్ళు ధోవతుల్లో చొక్కా టక్ చేసి, పైన ఒక కంఠలంగోటీ బిగించి, పైన కోటు వేసుకునేవారు. నెత్తిమీద ఒక తెల్ల తలపాగా ... పంచ ఊడకుండా ఒక నులకతాడో, పాత టైయ్యో ... కోతుల్లా ఉండేవారనుకో.. అందుకే aping అనే మాట వచ్చింది. ఏమాటకామాటే చెప్పుకోవాలి.. అల్లదే ఆయనొక్కడే! అంటే సర్వేపల్లి రాధాకృష్ణన్ (లేదోయ్ మనతెలుగువాడే. ఆరోజుల్లో అరవ్వాళ్ళతో నెగ్గుకురాలేక రాధాకృష్ణయ్యకి దృతప్రకృతం జేర్చి రాధాకృష్ణన్ అయ్యాడు) గారు, తెల్ల కోటు వేసుకొని, తలపాగా చుట్టుకుంటే , నిఝంగా దొరబాబులాగా వెలిగిపోతుండేవాడు

అదే aping గురించి కదూ! ఇప్పుడు ఇంగ్లీషు భాషా ప్రభావంవల్ల, విమానప్రయాణాలవల్లా, హాలీవుడ్ సినిమాల ఉధ్రుతంవల్లా, ఇంటర్నెట్ వల్లా ప్రపంచం చిక్కిపోతున్నదోయ్. (World is becoming small) అని ఇంగ్లీషు ఇడియంలే. అం చాత మనదేశంలో ప్రజలు, ఇతరదేశాల్లో వాళ్ళు, ముఖ్యంగా అమెరికాలో, ఏం చేస్తున్నారో అవి దిగుమతి చేస్తున్నారు. ఉదాహరణకి, ఇప్పుడు ఇండియాలో ఉడిపి హోటల్లొ ఇడ్లీ కన్నా Mcజonald లో బర్గర్ తింటే గొప్ప; పెసరట్టుకన్నా పిజ్జా కి గౌరవం జాస్తి. ఇద్దరు తెలుగువాళ్ళు జతపడితే, " నమస్తే! బాగున్నారా!" బదులు "హాయండి, ఓ బాయండి [Oh! Boy], ఉద్యోగం లో జాయంన్ అయిపోయానండి, విడాకులిద్దామని decide అయిపొయ్యామండి, takecareగా తీసుకోండి"... ఇల్లా అఘోరి స్తున్నాయ్ సంభాషణలు. ఇందులో కొంచెం భారతీయం గూడా ఏడ్చిందిలే. అదల్లా వుంచు. అక్కడ అమెరికాలో పిల్లలకి 18 ఏళ్ళు రాగానే పెద్దవాళ్ళకింద జమకట్టి, ఉద్యోగంలోనో, మిలిటరీలోనో జొరబెడతారు. ఉద్యోగం సంపాదించే తెలివిలేనివాళ్ళు కాలేజీల్లో చేరతారు. పిల్లలు చాలామంది సొంతకాళ్ళమీద నిలబడి చదువుకోడం, ఉద్యోగాలు చెయ్యడం చేస్తారు. మనలాగా ఉమ్మడి కుటుంబాలుండవక్కడ. అంటే, అమ్మా, నాన్నా, అరడజను పిల్లలూ, వాళ్ళ పెళ్ళాలూ, వాళ్ళ పిల్లలూ, అమ్మమ్మ, బామ్మ, తాతయ్యలు


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY. CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

అందరూ ఒకే చూరునబడి ఉండర్ట. ఇక్కడిదాకా బాగానే ఉందోయ్. ఇక్కణ్ణించీ ప్రాబ్లెంస్ వస్తున్నాయ్. ఇందాక చెప్పినట్టు మన ఇంటిల్లపాదీ ఒకే ఇంట్లో అఘోరిస్తాం గదా మరి మనకెందుకోయ్ Mothers day, Fathers day, Valentines day? ఇంకా Grandparents day, నావల్లకాడు డే, నా శ్రాద్ధం డే? మా చిన్నప్పుడు ఒక Children's జయ్ ఉండేది. నెహ్రూ గారి పుట్టినరోజున. పిల్లలకి పప్పుబెల్లాలు పెట్టేవారు స్కూల్లో. ఈమధ్య రాధాకృష్ణన్ పుట్టినరోజు టీచర్స్ డే అని చేస్తున్నారు గాని, పాపం టీచర్లనెవడు పట్టించుకుంటారోయ్. అవికూడా ఆ టీచర్లలాగే ఈదురోమంటూ యంత మాత్రం అడావిడిలేకుండా నీరసంగా ఉంటున్నాయి. ఇక మిగిలినవి. ముప్పై యేళ్ళ పెళ్ళయిన నిరుద్యోగి విత్ ఇద్దరూ లేక ముగ్గురూ (బస్) పిల్లలూ, అమ్మా నాన్నా ఇంట్లో ఉంటాడు. నాన్న సంపాయిస్తాడు. అమ్మ అన్నం ఒండుతుంది. కోడలు సంఘుసేవ చేస్తుంటుంది. అయిందా? మే రెండో ఆదివారం మదర్స్ డే చేస్తారు అమెరికాలో. ఆరోజు పూలగుత్తుల కంపెనీ వాళ్ళకి చాలా గిరాకీ. క్రిస్మస్ కన్నా గూడా. అక్కడపిల్లలు ఎక్కడో ఉద్యోగంచేస్తూ అమ్మా, నాన్నలని అరుదుగా చూస్తుంటారు. అందుకని ఏడాదికొక్కసారైనా అమ్మని తలుచుకుంటూ పువ్వులు పంపుతూ ఒక కార్డ్ పంపిస్తాడు "Happy mothers day. I love you mom" అని. కానీ మన దేశంలో ఆ స్థితి కాదుగదోయ్. వీడు రోజూ అమ్మని చూస్తుంటాడు. [ఆవిడ ఎంత ఒద్దనుకున్నా] అయినా కార్డ్ పంపిస్తానంటాడు. కాని డబ్బుల్లేవుకదా. నిరుద్యోగం. అందుకు నాన్న దగ్గరికివెళ్ళీ, "నాన్నా! ఒక వందో వెయ్యో ఇయ్యి. అమ్మల దినానికి కార్డూ, పూలూ పంపిస్తాను" అంటాడు. నాన్న మండిపడతాడు"అమ్మ బతికుండగానే అమ్మ దినమేమిట్రా నీ శార్ధం? పైగా కార్డ్ కి పూలకి డబ్బెందుకు? ఎదురుగానే ఉందిగదా మీ అమ్మ. పెరట్లో పూలు బోలెడు. పోయి కోసుకురా" అంటాడు. వీడిక్కోపమొస్తుంది. అదొక ఉదాహరణ apingకి. అలాగే Fathers జయ్ కి. అమ్మదగ్గరికి వెళ్ళడుగుతాడు " నాన్న దినానికి" ఆమె తిట్టిపోస్తుంది. ఇది ఇలా ఉండనీ. ఇంక Valentines జయ్ ఇంకా గమ్మత్తు. అమెరికాలో వాళ్ళేదో డేటింగ్ వగైరా అని అఘోరిస్తారు. వాడు దొడ్లూ గట్రా ఊడ్చి, కాసిని డబ్బులు ఆదా చేసి, వాడి girl friend కి ఏదో పుష్ప గుత్తీ, డిన్నర్ ట్రీట్ ఇత్యాది చేస్తాడు. మనవాడు మళ్ళీ అమ్మనో నాన్ననో అడగాల్సిందే కార్డుకి, చాక్లెట్లకి డబ్బులు. పేరే girl friend ఉందని చెప్పడానికి దమ్ముండదు. అందుకని ఏ మేనమామ కూతురుకనో చెప్తాడు. అమ్మంటుంది, "దానికెందుకురా? దానికి సంబంధాలొస్తున్నాయి. ఈ శషభిషలు చేస్తే మామయ్య మక్కెలిరగదంతాడు" అని. అర్థమైంది కదా? ఎంత రసభానో? అయినా ఇప్పుడు aping ధర్మమా అని చీరల వ్యాపారం, పూల వ్యాపారం బాగా


CITIAIR TRAVEL
888.248.4697

Lowest Airfare Challenge

CITIAIR

Cheap Airfares to India
All Airlines
British Airways,Qatar,
Etihad, Emirates, Air India,
Gulf, Luftansa, and more

పడిపోయిందోయ్. మా చిన్నతనంలో అమ్మాయిలు శుభ్రంగా జడలు వేసుకొని చక్కగా పూలు పెట్టుకొనేవారు. మన ప్రబంధ కవులు ప్రణయకోపం లో ఆడవాళ్ళు జడవిసురుట అది మగ వాళ్ళు చేత్తో పట్టుకొనుట కొండొకచో దానివాతకి కొరడాదెబ్బలాగా కిందపడుట, ఇలా వర్ణించేవారు. రామాయణకాలం నించీ నిన్న మొన్నటి కాంతం కథలదాకా కైక, సత్యభామా ఇత్యాది నాయిక లు జడవేసుకోకపోతే అలిగారని భర్తలకి చటుక్కున తెలిసిపోయేది. అలాగే, సెకండ్ షో కి ఒంటరిగా వెళ్ళి ఆలశ్యంగా ఇంటికొచ్చిన భర్త లు భార్యలకి క్షమాపణార్థం మల్లెపూలు గట్రా తెచ్చేవారు. ఇప్పుడు ఆడవాళ్ళు జడలు వేసుకోడంలేదుగదుటోయ్. అంధరూ, ఎప్పు డూ అలకలో ఉన్నట్లు విరబోసుకొని.. ఆజుట్టు కళ్ళకి అడ్డమొచ్చి, చెవులుగప్పేసి, ముక్కుల్లోకిపోయి, పూలెక్కడ పెట్టుకుంటారు చెప్పూ? కానీ ఇప్పుడొచ్చే TV commercials లో ముప్పాతిక మూడొంతులు జుట్టుపోషణగురించే, దాన్సిగదరగా! ఇంతఖర్చు పెట్టి దట్టంగా పెంచుకొని మళ్ళీ దాన్ని కట్ చెయ్యడానికి styling షాపు లో బొచ్చెడంత ఖర్చు. [Pardon the pun దొరలన్నట్లు] ఆయన మునిమాణిక్యం నరసిమారావుగారు తన భార్య తలకొప్పు లోని మందార పువ్వుగురించి అద్భుత వర్ణన చేశాడుగదుటోయ్. ఆరోజులు పోయాయొోయ్. ఇక మొగముండావాడేదైనా తప్పుచేస్తే ప్రాయశ్చిత్తమెలా అఘోరిస్తాడు చెప్పు? పూలుతేవడానికి లేదు, చీరలు కట్టుకోరు. నగలు పెట్టుకోరు. మా నాయనమ్మ అన్నట్టు కలికాలం ఒచ్చిందోయ్.

వాడెవడో, ఆ సత్య హరిశ్చంద్రుడు గామోసు చంద్రమతి మెళ్ళో మంగళసూత్రం జూసి అది కుదువ పెట్టమంటే, ఆ మహా సాధ్వి, "ఆహా! నీవే నా భర్తవుగనుక నీక్కనిపించింది నా మం గళసూత్రమని" భర్తవస్థ జూసి వాపోయింది కదోయ్. మరి ఈరోజు ల్లో సత్య హరిశ్చంద్రుడు కాదుకదా వాడి తాత వచ్చినా పెళ్ళాం మెళ్ళో మంగళసూత్రం కనబడదుగదా! చీరలు మన సీరియల్లో తప్ప ఇంకెక్కడా కనబడవుగదా. మనతారలు మంచి మాంచి చీరలుగట్టుకొని, మంగళసూత్రం బయటకనబడేలాగునవేసుకొని, మేకప్పు యంతమాత్రం చెడకుండా ఏడుస్తుంటారుగదోయ్.

పోనీ ఆ పోతన్న రాసినట్టు "కాటుకకంటినీరు చనుకట్టు పయింబడ" ... అని poetry అఘోరిద్దామంటే ఆ ముదితలు ఆ కాజల్ కారకుండానే ఏడుస్తారోయ్. ఆ ఇంద్రజాలం చూసి తీరా ల్సిందేనోయ్. కానీ ఆ చీరలు కట్టుకుని కనబడే తారలకి ఆ చీరల్ని మడతబెట్టం రాదుటోయ్ ... అదేదో షో లో చూపించారీమధ్య. మరి ఆ పాత్రల ప్రభావం కించిత్తుమాత్రంగూడా మన సంసార స్త్రీలలో కనబడ్డట్టు లేదోయ్. ఆ షోలు భోరుభోరున ఏడుస్తూ చూస్తారుగానీ, పాంటూ చొక్కా వేసుకొనే ఏడుస్తుంటారు.

మన సంబోధనలుగూడా అలాగే ఉంటున్నాయి గదోయ్! ఇప్పుడు మీ సిస్టర్ బుచ్చమ్మని నేను “ఒదినా” అని సంబోధి స్తానుగదా. అలాగే మా తరంలో జనం, అక్కా, అన్నయ్యా, బాబా యి, తాతయ్యా, బామ్మగారూ... ఇల్లా పిలిచేవాళ్ళం ఊళ్ళో జనాల్నందర్నీ. ఇప్పుడందరూ "అంకుల్, ఆంటీ." గజరాతీవా డయితే "అంకల్" [unkal] అంటాడు. వాడుద్దేశ్యమేమైనా, పడుచులోఉన్న ఆడదాన్ని మాత్రం "బెంజీ" (బేన్ జీ) అంటాడు. అంటే "సోదరీ" అన్లే వాడేడుపు. లండన్ లో Tower Clock ని BIG BEN అంటార్లే. గుజరాతీవాడు దాన్ని పెద్దప్ప అనుకుం టాడు. ఇహ daddy, mummy సరేసరి. వాడెవడో కాన్వెంట్లో చదివే గడుగ్గాయి ఆమధ్య వాళ్ళమ్మనడిగాట్ట "అమ్మా అంటే ఏంటి మమ్మీ?" అని.


ఝుఁవిటీ! వాళ్ళు మారరు, మనమే మారాలంటావా? ఓరి నీ తల్లి జఠరం భస్మం అవ్వ! ఎంతమాటన్నావోయ్! నేను మారాలా? మొక్కై వంగంది Medicare వచ్చాక వంగి చస్తుందిటోయ్!

ఇంకా చాలా ఉందోయ్! ఏమిటీ! నీగ్గూడా నచ్చలేదా? దిశీజ్ బెస్ ఇన్గ్రాటిట్యూడ్. This is base ingratitude.

---

"బడికి ఇవాళ ఆలస్యమయ్యిందేం రా?" అడిగింది టీచర్ స్టూడెంట్ ని."బడికి ఆలస్యంగా రానని... వందసార్లు ఇంపోజిషన్ రాయ మన్నారుగా. అది రాయటం వల్లే ఆలస్యం అయ్యింది మేడమ్"! చెప్పాడు స్టూడెంట్.

"విద్యార్థులూ మీకు మీ స్కూలులో ఎవరంటే ఇష్టం?" అని అడిగారు డీఇఓ విద్యార్థుల్ని. "అటెండరంటే మాకు చాలా ఇష్టం"! అన్నారు విద్యార్థులు."ఎందుకని?" అడిగారు డీఇఓ. "మేము ఇళ్ళకు వెళ్ళాలంటే బెల్ కొట్టవలసింది... అతనే కదండీ"! అన్నారు విద్యార్థులు.


ASLC
ALL STATE LENDERS CORP
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
$0* CLOSING
COST REFINANCE
*For qualified borrowers only.
ALL STATE LENDERS CORP.
LICENSED CORRESPONDENT MORTGAGE LENDER - FL, NJ DOBI
2088 US Hwy 130,
Monmouth Jct., NJ 08852
Ph.: 732-951-0333 Fax. 732-951-0311
www.MeriMortgage.com

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o Uppala Anantha Sudhakar**
**193 Linda LN, EDISON, NJ 08820**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*******************************************************************************************


# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.

Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time